ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

సుభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 21 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 261 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## లోక్ సభలో తోపులాట

### బిజెపి ఎంపికి గాయాలు




## కేటీఆర్‌పై కేసు..

### అరెస్ట్ అవుతారా



**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**
ఫార్ములా ఈ కార్ రేస్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పైనా ఏసీబీ కేసు నమోదు చేసింది. అలాగే ప్రైవేట్ కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిపై కూడా కేసు నమోదు అయ్యింది. ఏ1గా కేటీఆర్, ఏ2 ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను చేరుస్తూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఫార్ములా ఈ రేస్ వ్యవహారానికి సంబంధించి విచారణ జరపాలంటూ ఏసీబీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కొద్దిసేపటి క్రితమే ఈ కేసుకు సంబంధించి ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు

మిగతా 2లో..

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**
పార్లమెంట్ ఆవరణలో అధికార బీజేపీ, విపక్ష కాంగ్రెస్ పార్టీ ఎంపీల మధ్య తోపులాట చోటు చేసుకొంది. ఈ నేపథ్యంలో తమపై దాడికి పాల్పడ్డారంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి మాట్లాడుతూ.. ఎంపీని తనపైకి రాహుల్ గాంధీ నెట్టారని తెలిపారు. దీంతో సదరు ఎంపీ తనపై పడడంతో తాను మెట్లపై పడిపోయానని ప్రతాప్ చెప్పారు. గాయపడిన సారంగిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

మిగతా 2లో..

## అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి, హరీష్‌రావుల లడాయి..

- -హరీశ్‌రావు ఏమన్నా డిప్యూటీ ఫ్లోర్ లీడరా?
- -దీనిపై క్లారిటీ ఇవ్వాలన్న మంత్రి కోమటిరెడ్డి
- -కోమటిరెడ్డి, హరీశ్‌రావు మధ్య వాగ్వాదం
- వారే ప్రశ్నలు అడిగితే ఎలా?
- -ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుంది
- -మూడు ప్రశ్నలకే సభాసమయం సరిపోతోంది
- -రాజకీయ ప్రసంగాలు మాని
- సూటిగా ఆన్సర్ ఇవ్వాలి
- -శాసనసభలోఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం

2లో..



## బలగం మొగిలయ్య కన్నుమూత



2లో..

## కాళేశ్వరంపై విచారణ.

### హాజరైన స్మితా సబర్వాల్, సోమేష్‌కుమార్..



**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**
కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ రెండోరోజు గురువారం కొనసాగుతోంది. దీనిలోభాగంగా ఇవాళ మాజీ సీఎస్ సోమేష్‌కుమార్, ఐఏఎస్ అధికారి యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఓపెన్ కోర్టులో స్మితా సబర్వాల్‌ను కమిషన్ విచారిస్తోంది. అనంతరం కమిషన్ ముందు రిటైర్డ్ ఐఏఎస్ సోమేష్ కుమార్ హాజరుకానున్నారు.కాగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టాలని నిర్ణయం తీసుకున్నది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులేనని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శైలేంద్రకుమార్ జోషి నిన్న (బుధవారం) తెలిపారు.

## మణికొండ మున్సిపాలిటీలో హైడ్రా దూకుడు



**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**
అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా .. మణికొండ మున్సిపాలిటీ లో దూకుడు పెంచింది. అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా కమీషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మద్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లించామని, ఎలా కూల్చివేస్తారంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఓఆర్ఆర్ లీజ్ టెండర్‌పై విచారణ

### అసెంబ్లీలో రేవంత్ ప్రకటన



**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**
బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30 ఏళ్ల లీజ్ కు ఇచ్చిన ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. కాగా, అసెంబ్లీలో నేడు ఆర్థిక వ్యవహారాలపై జరిగిన స్వల్ప కాలిక చర్చలో పాల్గొన్న హరీశ్ రావు తాము ఓఆర్ ఆర్ ను అమ్మివేశారంటూ కాంగెస్ నేతల ప్రచారాన్ని తప్పు పట్టారు.. ప్రభుత్వం మీ చేతుల్లోను ఉందని, మీరు ఆ టెండర్ ను రద్దు చేయవచ్చని అన్నారు..దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారన్నారు. . దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రిడెట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు

## పోటాపోటీ.. నిరసనలు

### దద్దరిల్లిన పార్లమెంట్ ఆవరణ

**హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**
రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్ ఆవరణలో అధికార, విపక్షాల పోటాపోటీ నిరసనలు చేపట్టాయి. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతోపాటు ఇండియా కూటమిలోని నేతలు నిరసన చేపట్టారు. అంబేద్కర్ చిత్రపటాలతోపాటు ప్లకార్డులు పట్టుకుని వారంతా అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమిత్ షా క్షమాపణలు చెప్పడంతోపాటు.. కేంద్ర హోమ్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆ క్రమంలో అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ మకర్ ద్వార్ వరకు వారంతా పాదయాత్ర చేపట్టారు.



## ఓఆర్ఆర్ లీజ్ టెండర్‌పై విచారణ

మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు.

వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక దీనిపై హరీశ్‌రావు విచారణ కోరారని, .. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు.

టెండర్ ను రద్దు చేయమంటే

హరీశ్‌రావు..ఓఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు

## పోటాపోటీ.. నిరసనలు

మరోవైపు కాంగ్రెస్ పార్టీకి పోటీగా బీజేపీ సభ్యులు సైతం నిరసన బాట పట్టారు. బీఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందంటూ వారు సైతం ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వారు ఆరోపించారు. అంతేకాకుండా.. 'బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదంటూ, అంబేద్కర్ తమకు దారి చూపించారు.. కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టించిందంటూ బ్యానర్లు పట్టుకుని బీజేపీ ఎంపీలు పెద్ద పెట్టున.. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఎంపీలతో రాహుల్ గాంధీ భేటీ.. కీలక నిర్ణయం

అయితే బీఆర్ అంబేద్కర్ కు భారత రత్న ఇవ్వలేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ గాంధీ కుటుంబన్ని విమర్శించారు. అయితే గాంధీ కుటుంబంలోని వారంతా భారతరత్నలు అందుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అవమాన పరిచిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 24 గంటలు నిరాహార దీక్ష చేపట్టి.. ఆ పార్టీ చేసిన తప్పులకు ప్రాయశ్చితంగా మౌనం పాటించాలని గాంధీ కుటుంబానికి కేంద్ర మంత్రి సూచించారు. మరోవైపు అమిత్ షా క్షమాపణతోపాటు రాజీనామా కోరుతూ.. పార్లమెంట్ ప్రధాన ద్వారం మకర్ ద్వార్ గోడలు ఎక్కారు. ఇఖ రాహుల్ గాంధీ.. ఓ ఎంపీని తమపైకి నెట్టడం వల్ల ఓ ఎంపీ గాయపడ్డారని బీజేపీ పేర్కొంది.

పార్లమెంట్‌లో బీఆర్ అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపిస్తూ అమిత్ షా ప్రసంగానికి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ పార్టీ షేర్ చేయడంతో పెద్ద రాజకీయ వివాదం చెలరేగింది. ఇక రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా అంబేద్కర్ ను అవమాన పరిచిందని బీజేపీ ఆరోపించింది. అలాగ అమిత్ షా ప్రసంగానికి సంబంధిన వీడియోను సైతం ఆ పార్టీ తారుమారు చేసిందని విమర్శించింది. ఈ నేపథ్యంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బీజేపీ హెచ్చరించింది.

ఇక లోక్ సభ ప్రారంభమైంది. సభలోని ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటూ నిరసనలు చేపట్టారు. దీంతో లోక్ సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

## కాంగ్రెస్, బిజేపీ పోటాపోటీ నిరసనలు

%రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యాలను నిరసిస్తూ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ ఫొటోలు పట్టుకొని నిరసన చేశారు. అలాగు పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ ఫొటోలను చేతిలోపట్టుకొని ఉన్నా కాంగ్రెస్ ఎంపీల ఫోటోలను బిజేపీ సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసి పోస్ట్ చేసింది. దీంతో కాంగ్రెస్ ఎంపీలు లోక్ సభలో గురువారం బిజేపీ క్షమాపణలు చెప్పాలని నిరసన చేశారు. హెూం మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ చేస్తున్న నిరసనలను నిర్వీర్యం చేయడానికి బిజేపీ ఎంపీలు కూడా ఆందోళనకు దిగారు.. అమెరికా వ్యాపారవేత్త జార్జి సోరోస్ తో కలిసి దేశాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ కుట్రచేస్తోందని బిజేపీ ఎంపీలు ఆరోపణలు చేస్తూ నిరసనలు చేశారు. కాంగ్రెస్ ఎంపీలకు పోటీగా బిజేపీ ఎంపీలు కూడా నిరసనకు దిగారు.

లోక్ సభ స్పీకర్ వెల్ వరకు నిరసనకారులు చేరుకొవడంతో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఒడిశా బిజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి తలకు గాయాలయ్యాయి. ఆయనను చికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా రాహుల్ గాంధీ లోక్ సభలో మరో ఎంపీని తోశారని.. ఆయన తోసిన ఎంపీనే తనపె పడ్డారని ఎంపీ ప్రతాస్ సారంగి మీడియా ముందు ఆరోపణలు చేశారు. బిజేపీ ఎంపీ ప్రతాప్ సారంగి ఆరోపణలపై రాహుల్ గాంధీ స్పందించారు.

తాను స్పీకర్ వెల్ వరకు వెళుతుంటే బిజేపీ ఎంపీలు తనను అడ్డుకున్నారని.. ఈ క్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను సైతం వారు తోసేశారని ఆరోపించారు. ఏం జరిగిందో కెమెరాలో రికార్డ్ అయి ఉంటుందని అందరూ అది చూడాలని మీడియా ముందు స్పష్టం చేశారు.

అంతకుముందు పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు మాట్లాడుతూ.. అమిత్ షా చేసిన వ్యాఖ్యలలో నుంచి కొంత భాగం చూపి కాంగ్రెస్ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పదపదే బిజేపీ మంత్రులు అవమానిస్తున్నారని అన్నారు. తమ నిరసనల్లో అంబేద్కర్ ఫొటోలను మార్ఫింగ్ చేయడంతో ఈ విషయం స్పష్టమవుతోందన్నారు.

## అమిత్ షాపై ఆ కేసు బుక్ చేయాలి.. మంత్రి పొన్నం ప్రభాకర్ వార్నింగ్

స్వాతంత్ర్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని అన్నారు.

అమిత్ షాపై ఆ కేసు బుక్ చేయాలి.. మంత్రి పొన్నం ప్రభాకర్ వార్నింగ్

హైదరాబాద్: కేంద్ర హెూంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచింది: టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

%అంబేద్కర్ తమకు దేవుడు లాంటివారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తెలిపారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు. అమిత్ షా మాట్లాడిన భాష మనువాద సంస్కృతిని గుర్తు చేసిందని అన్నారు. అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్, సీఎల్పీ డిమాండ్ చేస్తోందని మహేష్ గౌడ్ అన్నారు.

# కేటీఆర్‌పై కేసు..

సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

ప్రజా ప్రతినిధులపై కేసులు నమోదు చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పని సరి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితమే రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వగా.. రెండు రోజుల క్రితం సీఎస్ కూడా ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ఏసీబీకి లేఖ రాసింది. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇందులో ఏ1గా అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ప్రైవేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఈ కేసుకు సంబంధించి మొదటగా ఈ ముగ్గురికి నోటీసులు జారీ చేసి అనంతరం విచారణ జరుపనున్నారు.

మోహన్ బాబుకి షాకిచ్చిన హైకోర్టు

2023 ఫిబ్రవరి 11 మొదటి దఫా కార్ రేసింగ్ నిర్వహించగా, 2024 ఫిబ్రవరి 10న ఫార్ములా 10 ఈ రేసింగ్ కారును నిర్వహించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ రేసింగ్ నిర్వహించడంలేదని విదేశీ కంపెనీ ప్రకటించింది. దీంతో దీనిపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్‌కు.. దాదాపు రూ.55 కోట్లు నిధులు దుర్వినియోగం అయ్యాయని గుర్తించింది. ఈ క్రమంలోనే విచారణ కొనసాగుతోంది. ఆర్థిక శాఖ, సంబంధిత శాఖ నుంచి రికార్డులను తెప్పించుకుని క్షుణ్ణంగా పరిశీలించిన ఏసీబీ.. ఇందులో అవకతవకలు జరిగాయని గుర్తించి ఆపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్‌తో పాటు మరో ఇద్దరికి నోటీసులు జారీ అనంతరం అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ ముగ్గురి విచారణ విదేశీ కంపెనీకి కూడా నోటీసులు పంపే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## మణికొండ మున్సిపాలిటీలో హైడ్రా దూకుడు

ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారుల ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ వ్యాపారులు మండిపడ్డారు.

మణికొండ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ స్పందన..అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అధికారులు కమర్షియల్ షెట్టర్స్ తొలగింపుపై హైడ్రా కమీషనర్ రంగనాథన్ స్పందించారు... వ్యాపారస్తులు హైడ్రా కమిషనర్‌పై చేస్తున్న వాఖ్యలను ఖండించారు. పనికి మాలిన మాటలను వాస్తవాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటి వెనుక స్థానిక బిల్డర్ ఉన్నారని అన్నారు. మేము వివరంగా పత్రికా ప్రకటనను విడుదల చేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు.కాగా రాష్ట్రంలో చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం కాంగ్రెస్ సర్కార్ ( తీసుకున్న సంచలన నిర్ణయమే హైడ్రా ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న చాలా అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేస్తోంది. రాష్ట్ర చరిత్రలోనే హైడ్రా ఏర్పాటు చేసిన 100 రోజుల వ్యవధిలోనే 300 అక్రమ నిర్మాణాలకు పైగా నేలమట్టం చేసింది. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను తీసుకువచ్చింది. దీంతో జూలై 26 నుంచి కూల్చివేతలను మొదలుపెట్టింది హైడ్రా. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది. 100 రోజుల్లో 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగింది. జీహెచ్ఎంసీతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు మామూలుగా లేదు. హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో దేశవ్యాప్తంగా హైడ్రా పేరు మారుమోగిపోయింది.

## బలగం మొగిలయ్య కన్నుమూత

వరంగల్ జిల్లా: బలగం సినిమా గాయకుడు (%ద్ఘీశ్రీఖస్త్రుఎ ఏశీజఅవ ఱఅఅస్త్రవతీ% ) బలగం మొగిలయ్య (%ద్ఘీశ్రీఖస్త్రుఎ వీశీస్త్రఱశ్రీఖఋష్ట్ర%) కన్నుమూశారు (%ఖుంంవం 'ాఖుఎ%). గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్‌లోని సంరక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. బలగం సినిమా గ్రామీణ నేపథ్యం పాటలతో మొగిలయ్య ఆకట్టుకున్నారు. మొగిలయ్య స్వగ్రామం వరంగల్ జిల్లా, దుగ్గొండి. గతంలో మొగిలయ్య అనారోగ్యంపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో కథనాలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం స్పందించి చికిత్స అందించింది. కిడ్నీలు ఫెయిల్ కావడంతో ప్రతి రోజూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇవాళ తెల్లవారుజామున ఒక్కసారిగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందారు. మొగిలయ్య మృతితో టాలీవుడ్?లో విషాదం నెలకొంది. మొగిలయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో కమెడియన్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన బలగం సినిమా సూపర్ హిట్?గా నిలిచిన విషయం తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా ఇండస్ట్రీని షేక్ చేసింది. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మర్చిపోయిన మానవ సంబంధాలను ఈ సినిమా ద్వారా వేణు అద్భుతంగా చూపించడంతో బలగం సినిమా అందరినీ ఆకట్టుకుంది.బలగం చిత్రంలో 'తోడుగా మాతోడుండి నీడగా మాతో నడిచి.. నువ్వెక్కడికెల్లినావు కొమురయ్యా' పాటతో రెండు తెలుగు రాష్ట్రాలోను పాపులర్ అయ్యారు. మొగిలయ్యకు ఈ పాత్ర మంచి గుర్తింపు తెచ్చింది. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా బారిన పడటం, ఇతర అనారోగ్య కారణాలతో మొగిలయ్య తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారు. పేదింటికి చెందిన మొగిలియ్యను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకున్నాయి. మొగిలయ్యకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడంతో పాటు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యం క్షీణించడంతో గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. మొగిలయ్య మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ లో మంత్రి కోమటిరెడ్డి, హరీష్‌రావుల లడాయి..

హైదరాబాద్, డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు జోక్యం చేసుకుని మంత్రులే ప్రశ్నలు వేస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని అన్నారు. దీంతో వారి మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఏ హెూదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. మంత్రులు రాజకీయ ప్రసంగాలు మాని సమాధానాలు సూటిగా చెబితే రోజుకు పది ప్రశ్నలకు సమాధానాలు వస్తాయని, ప్రస్తుతం మూడు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని ఈ సందర్భంగా హరీశ్ రిప్లయ్ ఇచ్చారు.

కేబినెట్ ఉంటుండగా

మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నలకు హరీశ్‌రావు అభ్యంతరం తెలిపారు. కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని హరీశ్‌రావు అన్నారు. ఇలా అయితే.. ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. కొత్త సంప్రదాయన్ని సభలో తీసుకురావద్దని స్పీకర్ ప్రసాద్‌ను హరీశ్ కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని హరీశ్‌రావు విమర్శించారు.

ఏ హెూదాలో అడుగుతున్నారు?

అయితే.. ఈ విషయాన్ని తనను ఏ హెూదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయనకు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు. ఏడాదిగా ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. అసలు అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ కేసీఆరా.. హరీశా? అంటూ ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై తాము పోరాడుతున్నామని లెక్చర్లు ఇస్తున్న బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎందుకు సభకు రావట్లేదో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. హరీశ్‌రావు డిప్యూటీ ఫ్లోర్ లీడారా? ఆయనది ముందు ఏ హెూదానో చెప్పాలని ఫైర్ అయ్యారు.

నిర్లక్ష్యం చేసింది మీరే.. మంత్రి కోమటిరెడ్డి

రాష్ట్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. నల్గొండ ప్రజల గురించి, తన గురించి సభలో మాట్లాడే నైతిక హక్కు హరీశ రావుకు లేదని మండిపడ్డారు. కాగా, హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తి చేసి కాళేశ్వరం జలాలను నల్లగొండ జిల్లా, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించేదే బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో, తాము ఏం చేశామో అన్న విషయంపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.

మూడు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుంది : హరీశ్‌రావు

ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నకు సూటిగా జవాబు వచ్చినట్లయితే పది ప్రశ్నలకు ఆన్సర్ వచ్చే అవకాశం ఉందని హరీశ్‌రావు అన్నారు. ప్రతిరోజు మూడు నాలుగు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని, ఒక్కో ప్రశ్నకు సూటిగా సమాధానం వచ్చేలా చూడాలన్నారు. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే తాము కల్పించుకోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వాటికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని స్పీకర్‌ను హరీశ్‌రావు కోరారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్

మరోవైపు పార్లమెంట్ ఆవరణలో జరిగిన ఈ ఘటనపై రాహుల్ గాంధీ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పార్లమెంట్ లోకి వెళ్లేందుకు తాను ప్రయత్నించానని చెప్పారు. అయితే తనను బీజేపీ ఎంపీలు లోపలకి వెళ్లకుండా ఆపారన్నారు. ఆ క్రమంలో తనను నెట్టివేశారని పేర్కొన్నారు.

రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ చేపట్టింది. అందులోభాగంగా రెండు రోజుల పాటు సభలో రాజ్యాంగంపై చర్చ చేపట్టారు. ఆ క్రమంలో రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అనడం నేడు ఫ్యాషన్ అయిపోయింది. అదే దేవుడి పేరును అన్ని సార్లు తలుచుకొంటే.. స్వర్గంలో సద్గతి ప్రాప్తిస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో అమిత్ షా వ్యాఖ్యలపై విపక్షాలు మండిపడ్డాయి. అంతేకాదు.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. అలాగే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని సైతం డిమాండ్ చేశాయి.

మరోవైపు అమిత్ షా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ స్పందించారు. ఆ క్రమంలో వరుస తన ఎక్స్ వేదికగా ట్విట్లోతో కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విరుచుకు పడ్డారు. అందులోభాగంగా దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ పాలనలో చోటు చేసుకున్న పరిణామాలను ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారు. ఇంకోవైపు.. అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయడంతోపాటు ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో గురువారం అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ మకర్ ద్వార్ వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన బాట పట్టారు.

అందుకు ప్రతిగా బీజేపీ ఎంపీలు సైతం నిరసన చేపట్టారు. దీంతో అధికార , విపక్ష పార్టీల ఎంపీలు హెూరాహెూరీగా నినాదాలు చేశారు. ఆ తర్వాత పార్లమెంట్ లోకి ప్రవేశించేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నించారు. అయితే ఆయనను బీజేపీ ఎంపీలు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. తాను ఎంపీనని.. పార్లమెంట్ లోకి వెళ్లే హక్కు ఉందంటూ వారికి స్పష్టం చేశారు. ఆ క్రమంలో స్వల్ప తొపులాట చోటు చేసుకొంది. దీంతో బీజేపీ ఎంపీ కింద పడిపోయినట్లు సమాచారం. దాంతో ఆయనకు గాయాలయ్యాయి. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి.. ఆయన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన ఎంపీ యోగ క్షేమాలను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

## సమగ్రాభివృద్దే తుమ్మల ధ్యేయం.. మేయర్ నీరజ

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ఖమ్మం నగర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.

ప్రజా సమస్యలన్నింటిని ప్రజా సర్కార్ పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ్రరావు సూచనల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులను 17,30,32.33,36,46,47 డివిజన్ లో పంపిణీ చేసాము,, తుమ్మల హైదరాబాదులో పని ఒత్తిడి కారణంగా రాలేకపోయారని, అందుకే చెక్కులను ఆలస్యం చేయకుండా సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తమకు సూచించారని మేయర్ నీరజ వివరించారు.


కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మరియు కాంగ్రెస్ ప్రముఖులు –బాణాల లక్ష్మణ్ దేవత శంకర్ నాయక్ దానాల వెంకటరమణ, జహీర్ శ్రీశైలం బొమ్మ ఉదయ్ కుంచపు వెంకటేశ్వర్లు, వాసంశెట్టి భరత్, సందాల రఘు, పుట్నాల అజయ్ , కీత శ్రీను, చట్టు మంగ,లింగం పల్లి సైదులు దేవత దివ్య, రుణ వత్తు రమాదేవి, తోళ్ల రాకేష్ చంద్ర,ముద్దు కృష్ణ, శ్రీను,అర్చన, దుర్గ, అప్పల రవి టి రాంబాబు గజ్జి సూర్యనారాయణ,సాదే శంకర్
తురక వీరభద్రమ్మ పిడుగు ల్లికార్జున్
పిడుగు ఉపేందర్ గెల్లా కృష్ణవేణి, గూడెపు నాగరాజు ఎస్.కె రజ్జి సింగం అంజయ్య బోజెడ్ల సత్యనారాయణ, జట్టు కృష్ణయ్య మురారి వీరేష్ రేగు రవీందర్ తుపాకుల మధు చల్లా రమేష్
ఎస్ కె జాకీర్, లింగస్వామి జానీ సురేషు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా దేహద్రోహి.

**నిండు పార్లమెంట్లో అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి**
**బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సంజయ్ కుమార్ డిమాండ్**

**శంకరపట్నం/కరీంనగర్/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్..**
పార్లమెంటులో కేంద్ర హెూంశాఖ మంత్రి హెూదాలో భారత రాజ్యాంగ నిర్మాత,భరతరత్న, ఈ దేశంలోని 95% పీడిత ప్రజలకు చైతన్య మూర్తిగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఉద్దేశించి కించపరిచే వ్యాఖ్యలు చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని,నిండు పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ కు పేద ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు.ఈ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు లేకుంటే ఈ దేశంఈ విధంగా ఉండేది కాదని ప్రతి పౌరుడు అభివృద్ధి దేశ అభివృద్ధిని కాంక్షించిన బాబాసాహెబ్ ప్రతి పౌరుడికి హక్కులను పొందపరచడం చేసిన తప్పు,లేదా అంబేద్కర్ పీడిత వర్గాలకు చెందిన వాడు ఈ దేశంలోని అత్యున్నత విద్యావంతుడుగా ఎదగడం తప్పు,లేదా అంబేద్కర్ లాంటి మేధావి ఈ ప్రపంచంలో లేడని జ్ఞానానికి చిహ్నంగా అంబేద్కర్ రచించడం తప్పు,ద ఇండియన్ రూపీ అండ్ ప్రాబ్లం అని పుస్తకాన్ని రాసి భారతదేశ ఆర్థిక స్థితిగతులను మార్చిన కృషి అంబేద్కర్ తప్పు,రెవెన్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు అంబేద్కర్ గారి చేసిన కృషి చేసిన తప్పు, ఏం తప్పు చేశాడని అంబేద్కర్ సాక్షాత్తు ఈనాటి హెూం మంత్రిగా ఉన్న అమిత్ షా కించపరుస్తున్నాడో సమాధానం చెప్పాలని,అంబేద్కర్ ని కించరపరచడం వల్ల బిజెపి పార్టీ నైజం బయటపడిందని,మతం ముసుగులో రాజ్యాన్ని ఏలుతూ, మనువాదపు ఛాయల ప్రభుత్వాన్ని నడిపిస్తున్న అహంకార పాలకులు మోడీ ప్రభుత్వమేనని తప్పకుండా



రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని సంజయ్ కుమార్ హెచ్చరించారు.అమిత్ షా వెంటనే తన అహంకారాన్ని తగ్గించుకొని అంబేద్కర్ ప్రతిమ కాళ్లకు నమస్కారం చేసి క్షమాపణ చెప్పాలని కోరారు. గతంలో అమిత్ షా కు ఎ ాయకుడైన మోడీ అంబేద్కర్ ప్రతిమ కాళ్లకు నమస్కారం చేసిన ఘటన మర్చిపోయారా అని అన్నారు. పేద ప్రజల మనోభావాలతో దెబ్బతీసిన అమిత్ షా దేశద్రోహి అని,అమిత్ షా ను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి.

**మాల మహానాడు కత్తెరమల్ల.ప్రభాకర్.**



**శంకరపట్నం/కరీంనగర్/ డిసెంబర్ 19/అక్షరం న్యూస్..**

అరెస్టులతో మాలను అణిచివేయాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఖబర్దార్.మండల కేంద్రంలో గురువారం రోజున మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా శంకరపట్నం మాల మహానాడు మండల అధ్యక్షుడు కత్తెరమల్ల కిష్ట స్వామి నేతలను ముందస్తు అరెస్టు చేసి కేశవపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ ఇతర రాష్ట్రాలు వ్యతిరేకిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడడం అదేవిధంగా మొన్న జరిగిన మాదిగ గ్లోబల్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మేము ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తెలపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై వేసిన ఏక సభ్య కమిషన్ విచారణ పూర్తికాకుండానే కమిషన్ ను ప్రభావితం చేసేలా ముఖ్యమంత్రి వర్గీకరణకు అనుకూలమని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇలా మతి భ్రమించి మాట్లాడటం సిగ్గుచేటని

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ను మానుకోవాలని,మాల జనాభా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో మా వాటా మాకు కేటాయించాలని డిమాండ్ చేశారు.341 ఆర్టికల్స్ సవరణ లోభాగంగా ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్లో చట్టం ద్వారా మాత్రమే సవరణ చేయాలని, కానీ ఇది మెజార్టీ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నందున పార్లమెంట్లో జరగదని భావించి, కుట్రపూర్వకంగా ఈ బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా తీసుకు వచ్చిన ఈ రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలను మాలుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బూర్తుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నామస్మరణ లో తప్పేమిటి.

**అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**
**అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సుధీర్**



**శంకరపట్నం/ కరీంనగర్/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్..**
బుధవారం రోజున నిండు పార్లమెంట్లో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం లోని అంబేద్కర్ విగ్రహానికి గురువారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎల్కపల్లి సుధీర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. "అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఒక వ్యసనం అయిందని ఇంతలా అంబేద్కర్ అంబేద్కర్ అనడంకు బదులు భగవంతున్ని స్మరిస్తే స్వర్గలోక ప్రాప్తి పొందుతారని "అమిత్ షా మాట్లాడడం అంబేద్కర్ వాదులను తీవ్ర మనస్థాపానికి గురి చేస్తుందని,ఈ వాక్యాలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సంఘం మండల అధ్యక్షుడు ఎల్కపెల్లి సుధీర్ అన్నారు.భారత రాజ్యాంగాన్ని రచించడంలో అహర్నిశలు కృషి చేసి 2 సంవత్సరాల 11నెలల 18 రోజులు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత దేశ ఆర్థిక సామాజిక సాంస్కృతిక స్థితిగతులకు అనుగుణంగా మన రాజ్యాంగాన్ని మన భారత దేశానికి అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ నామస్మరణ చేయడం తప్పేమిటని సుధీర్ ప్రశ్నించారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి దేశ పాలన కొనసాగుతుందని సుధీర్ గుర్తు చేశారు.అమిత్ షా చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని సుదీర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గరిగే ప్రభాకర్, బుర్ల మొగిలి,కొరిమి వెంకటస్వామి,కత్తెరమళ్ళ కిరణ్, లక్ష్మయ్య,అంబేద్కర్ వాదులు,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నం మండలంలో బిజేపి బూత్ అధ్యక్షుల ఎన్నిక


**పార్టీ ఎన్నికల అధికారి ఆకుల రాజేందర్**

శంకరపట్నం/ కరీంనగర్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్..
మండలంలోని పలు గ్రాములలో బిజేపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనీల్ ఆద్వర్యంలో,మండల ఎన్నికల అధికారి ఆకుల రాజేందర్ సమక్షంలో బూత్ కమిటీలను వేసి ఎన్నుకోవడం జరిగింది. కేశవపట్నం గ్రామంలోని
107వ బూత్ అధ్యక్షుడిగా బొజ్జ కూమార్,
112వ బూత్ అధ్యక్షుడిగా నాగవెల్లి జగదీష్,మొలంగూర్ గ్రామంలోని
115 వ బూత్ అధ్యక్షుడిగా దాసారపు తిరుపతి,
117 వ బూత్ అధ్యక్షుడిగా పొద్దుటూరి వెంకన్న,గద్దపాక గ్రామంలోని
126 వ బూత్ అధ్యక్షుడిగా రెడ్డి రమణారెడ్డి,
127 వ అధ్యక్షుడిగా జంగ సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్,మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరెందర్,శక్తి కేంద్ర సంయోగులు దొంగల రాములు,రాసమల్ల శ్రీనివాస్ నాయకులు బొజ్జ సాయిప్రకాష్,బోడ తిరుపతి,తోట అనీల్ లతో పాటు వివిధ గ్రామాల బిజేపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై ప్రమాదం

**-ముగ్గురికి తీవ్ర గాయాలు.**



**శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 19/అక్షరం న్యూస్..**
జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న బండ లారీని ఆటో ట్రాలీ ఢీ కొట్టింది. శంకరపట్నం మండలం వంకాయగూడెం జాతీయ రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం సంభవించింది.ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.ములుగు జిల్లా తాడువాయి మండలం బీరెల్లి నుండి వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్తున్న ఆటో ట్రాలీ వంకాయగూడెం జాతీయ రహదారి పై ఎదురుగా వస్తున్న బండ లారీని ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఆనంద్ వర్ధన్, సూర్య ప్రకాష్,ఇషాంత్ లకు గాయాలయ్యాయి.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ప్రధమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంపై పోలీసులు వివరాలు నమోదు చేసుకొని రోడ్డుపై నిలిచిన ట్రాలీని స్థానికులతో పక్కకు జరిపించారు.ఈ ప్రమాదంతో దాదాపు పది నిమిషాలు ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడడంతో పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# శ్రీ మత్స్య గిరింద్ర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 19/ అక్షరం న్యూస్..**
శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆలయంలో గురువారం హుండీని దేవాదాయ శాఖ అధికారి సత్యనారాయణ,ఈవో సుధాకర్,ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. గత ఎనిమిది నెలలుగా స్థానిక భక్తులతో పాటు ఇతర గ్రామాలకు చెందిన భక్తులు సమర్పించిన హుండిని లెక్కించారు. 8 నెలలుగా స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 1,44,144 వచ్చినట్లు దేవాదాయ పరిశీలకుడు సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు,ఆలయ సిబ్బంది,భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాచీన ఆలయానికి పూర్వ వైభవం

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.**



**కరీంనగర్/ శంకరపట్నం/డిసెంబర్ 18/అక్షరం న్యూస్..**
శంకరపట్నం మండలం కేశవపట్నం లో అతి ప్రాచీన సుప్రసిద్ధమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ నిధులతో ఆలయ పునర్ నిర్మాణానికి రూ. 50 లక్షలతో శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ,ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి,డైరెక్టర్లు గాజుల వెంకటేశ్వర్లు,తణుకు ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూర్ సదానందం,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ విద్యుత్ ఎస్టీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా భూక్య రమేష్ నాయక్ నియామకం

**శంకరపట్నం/కరీంనగర్/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్..**
తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గం ఎస్టీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా భూక్య రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు.



ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ,నాపై నమ్మకంతో నాకు హుజురాబాద్ ఉపాధ్యక్షుడుగా ఇచ్చినందుకు నేను నా వంతు మా నాయకులకు కృషి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా నాయకులకు,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# కోడి పిల్లలు.. విలవిల

**షెడ్డు లోపలి భాగంలో డబ్బాల సాయంతో వేసిన మంటలు**
**ప్యారవరం గ్రామంలో చలికి మృత్యువాత**



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
సంగారెడ్డి జోన్ లో చలికి తట్టుకోలేక కోడి పిల్లలు మృ త్యువాత పడుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఝరా సంగం మండల పరిధిలోని ప్యారవరం గ్రామంలో సంగమేశ్వర్ తన వద్ద ఉన్న పౌల్ట్రీ షెడ్డులో కోడి పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాడు. షెడ్డు లోపలికి గాలి వెళ్లకుండా బయటి భాగంతో పాటు లోపలి భాగంలో టార్పిన్ కవర్ను కట్టాడు. షెడ్డులో 9,000 కోడి పిల్లలు ఉన్నాయి. అందులో 1,000 కోడిపిల్లలను ఒక విభాగంగా 9 విభాగాలను ఏర్పాటు చేశారు. 9 బ్యాలర్ (డబ్బా)లను ఏర్పాటు చేసి కట్టెలు వేసి మంటతో వెచ్చదనం అం దిస్తున్నాడు. ప్రతి రోజూ రాత్రి 8 గంటలకు, అర్థ రాత్రి 12 గంటలకు, వేకువ జామున 3 గంటలకు, ఉదయం 6 గంటలకు మంటలను వేస్తూ కాపా డుకుంటున్నాడు. అయినప్పటికీ ప్రతి రోజూ సుమారు 15 నుంచి 20 కోడి పిల్లల మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లాలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పడిపోయి, చలి తీవ్రతలు పెరిగిపోతున్నాయి. దీంతో పశు సంరక్షణ కోసం కాపరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# వివాహ వేడుక లో పాల్గొన్న టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
న్యాల్కల్ మండల్ ఎస్ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో న్యాల్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ ముస్తఫా సోదరీమణి వివాహ వేడుకలో పాల్గొని నూతన వరునికి వివాహ శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోతిరం రాములు నేత యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి ముజఫర్ కుదుస్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర మంత్రి క్షమాపణ చెప్పాలి: జహీరాబాద్ ఎంపీ

**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు. బుధవారం అంబేద్కర్ ఫోటోలతో పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ తెలిపిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాతపై ఇలాంటి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదన్నారు.



# జహీరాబాద్ లో ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
మహిళ ఇందిరా గాంధీ పదం కార్యక్రమంలో భాగంగా మహిళా మైనార్టీలు నుంచి ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం ప్రకటనలో తెలిపారు. ముస్లింలు, జైనులు, బౌద్ధులు, సిక్కు మహిళలు దరఖాస్తులను %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర. స్త్రశీజ.ఱఅ%లో నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. హార్డ్ కాపీలను కలెక్టరేట్ లోని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.



# గర్భిణీ స్త్రీలకు అనుభవజ్ఞులైన డాక్టర్లచే సదస్సు.

**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం స్థానిక బసవ ఫంక్షన్ హాల్ జహీరాబాద్ పట్టణంలో ఇంపాక్ట్ ఆర్గనైజింగ్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్యజనని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజంలో రేపటితరం ఆరోగ్యవంతంగా ఉండాలనే సంకల్పంతో రామకృష్ణ మఠం మరియు వారి అనుబంధ సంస్థ అయిన ఆర్యజనని వారు గర్భిణి స్త్రీలు ఏ విధంగా పోషకాహారం తీసుకోవాలని ఏవిధమైనటువంటి వ్యాయామాలు చేయాలని ఎంత సమయం విశ్రాంతి తీసుకోవాలని వికాసవంతమైన బిడ్డల జననానికి, రకరకాల ఆహార నియమాలను ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి ప్రముఖ గైనకాలాగిస్ట్ డా. కె జానకి మరియు ప్రముఖ జనరల్ ఫిజిసియన్ డా. ఎల్గోయి రాహుల్ తెలియజేశారు. అదేవిధంగా ఆర్యజనని సంస్థ వారూ మంచి పోషకవిలువలతో కూడినటువంటి న్యూట్రిషన్ కిట్ ను గర్భిణి స్త్రీలకు అందజేశారు. యోగ మంచి ,సంకీర్తనలు,ధ్యానం, చిరువ్యాయామాలు చేస్తే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా పుడుతారని సంస్థ వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.మారుతి రావ్ పాటిల్, డా.పెద్దగొల్ల నారాయణ, సిడిపిఓ అంజమ్మ, అన్వేష్, శివశేఖర్, దశరథ, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, మరియు వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థులు వాలంటైర్లు గా ఫహిం, నితీష్, విశాల్,మిథున్, మనిషా అంజలి సరస్వతీ, మరియు జహీరాబాద్ పట్టణ పరిసర ప్రాంత వివిధ గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# గత 9 నెలల నుండి పాస్ గానీ చెక్కులు

గ్రామ పంచాయతీ ఖజానా ఖాళీ
ఆర్థిక భారాలన్నీ కార్యదర్శులపైనే..
ఉద్యోగ భయంతో ఇప్పటికే రూ.లక్షల్లో తెచ్చి పెట్టిన వైనం
ఏడాదిగా నిధులు విదల్చని కాంగ్రెస్ సర్కారు
సమస్యల కుప్పలుగా మారుతున్న గ్రామాలు
బీఆర్ఎస్ హయాంలో జిల్లాకు నెలనెలా రూ.12 నుంచి 16 కోట్లు...



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
పల్లెలే ప్రగతికి సోపా నాలు.. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందని నమ్మి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన తొమ్మిదిన్నరేండ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృ ద్ధికి పాటుపడ్డారు. కేంద్రం నుంచి గ్రామాలకు నిధులు వచ్చినా రాకున్నా దేశంలోనే ఎక్కడా లేనివిధంగా నెలనెలా కోట్లాది రూపాయలు వెచ్చించారు. వాటితోనే గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం తోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పల్లె ప్రగతిలో భాగంగా ప్రతి గ్రామానికీ అందించిన ట్రాక్టర్లు, ట్యాంకర్లు నిర్వహణ లేక మూలన పడ్డాయి. గతంలో
నిత్యం చెత్తను ఎత్తిన ట్రాక్టర్లు, మొక్కలకు నీళ్లు పోసిన టాంకర్ల డీజిలు కూడా డబ్బులు ఉండడం లేదని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. మరోవైపు రిఫర్ వచ్చిన ట్రాక్టర్లకు మరమ్మత్తులు చేయించకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. మెజారిటీ గ్రామాల్లో ట్రాక్టర్లకు ఈఎంఐ చెల్లించ కపోవడంతో నోటీసుల మీద నోటీసులు వస్తుండగా అధికారులు రేపు, మాపు అంటూ కాలం సర్దిచెప్పుకొస్తున్నారు. మరోవైపు నిధులు రాకపోవడంతో బ్లీచింగ్ పౌడర్, విద్యుత్ బిల్లులు, తాగునీటి సరఫరా మోటార్ల మరమ్మతులు, వీధిదీపాలకు కూడా కష్టమవుతున్నది.



ఉద్యోగ భయంతో అప్పుల పాలు

సర్పంచ్ పదవీ కాలం పూర్తయిన తరువాత పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పంచా యతీ కార్యదర్శులపై పడింది. గ్రామాల్లో తరచూ తాగునీటి బోర్లు కాలిపోవడం, పైపు లైన్ మరమ్మతులు, గేట్ వాల్స్ మార్పు, పారిశుధ్య నిర్వహణకు డబ్బులు అవసరం అవు తున్నాయి. ప్రత్యేక అధికారులను నియమించి చేతులు దులుపుకొన్న ప్రభుత్వం నిధులు మాత్రం ఇవ్వకపోవ డంతో సెక్రటరీలు తమ వేతనాలతో పాటు అప్పులు చేసి మరీ వెచ్చిస్తున్నారు. ఇలా జిల్లాలోని చిన్న పంచాయితీలో రూ.2 లక్షల నుంచి 3 లక్షలు, పెద్ద గ్రామపంచాయతీల్లో 4లక్షల నుంచి 5 లక్షల వరకు కార్యదర్శులు ఖర్చు చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని గ్రామీణ ప్రజానీకం కోరుతున్నారు.

గ్రామీణ ప్రాంతాలను సమస్యలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పల్లెల నిర్వహణకు ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా విదిల్చకపోవడంతో గ్రామ పంచాయతీలు ఆర్థిక అవస్థలతో సతమతం అవుతున్నాయి. పాలక వర్గాల పదవీ కాలం పూర్తయిన అనంతరం ప్రత్యేక అధికారు లను నియమించినప్పటికీ నిధులు లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి. ఉన్న తాధికారుల ఆదేశాలతో ఉద్యోగాలు పోగుట్టుకోలేక విధి ఎకార్యదర్శులే అప్పులు చేసి మౌలిక సదుపాయలు కల్పిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి పేరిట నెల నెలా గ్రామపంచాయతీ లకు నిధులు అందేవి. సంగారెడ్డి జిల్లాకు ప్రతి నెలా రూ.12 కోట్ల నుంచి 16 కోట్లు వరకూ మంజూరయ్యేవి. క్రమం తప్పకుండా నిధులు ఇవ్వడం వల్లే దశాబ్దాల తరబడి వెనుకబడిన పల్లెలు సైతం దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకుని కొత్త సౌలత్లను సమకూర్చుకున్నాయి.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా ఏర్వ సత్యనారాయణ ప్రమాణ స్వీకారం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందని ఏర్వ సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నగరంలోని హరిహర కళాభవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ తో కలిసి ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ.. పద్మశాలీలు రాష్ట్రంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. వారి అభ్యున్నతికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని వివరించారు. పద్మశాలిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారం సైతం తీసుకుంటామని తెలిపారు. పద్మశాలీలను ఒకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన వంతు చొరవ చూపుతానని వివరించారు.

## తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలిల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతా : పద్మశాలి సంఘం కార్యదర్శి కాశిగారి యాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల సమస్యల పరిష్కారానికి చొరవతో పనిచేస్తానని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యదర్శి కాశిగారి యాదగిరి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శిగా కాశిగారి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యదర్శిగా నగరంలోని హరిహర కళాభవన్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశి గారి యాదగిరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పద్మశాలీలకు పద్మశాలి సంఘం అండగా నిలుస్తుందని అన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సహకరిస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో సైతం పద్మశాలీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని, ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ యంత్రాంగంతో చర్చలు జరపడం జరుగుతుందని వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి : కమిషనర్ శరత్చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని కమిషనర్ శరత్చంద్ర అధికారులకు సూచించారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ దర్గా ఖలీజ్ ఖాన్, 19వ డివిజన్ అభ్యుదయ నగర్, 21 డివిజన్ కాళీ మందిర్ ప్రాంతాల్లో సర్వే ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్చంద్ర పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లపై పేదలు ఆశలు పెట్టుకొని ఉంటారని, ఈ సర్వే అసలైన అర్హులను గుర్తించడానికి చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ఇందిరమ్మ ఇళ్ళను అందించేందుకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు మహిపాల్ రెడ్డి, పూర్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో చెత్త సేకరణకు ప్రత్యేక చొరవ

### కమిషనర్ శరత్చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణ పనులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ కేకే ఫేస్ -2, 2 వ డివిజన్ గంధం గూడ, 3 వ డివిజన్ మాధవి నగర్ కాలనీలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. చెత్తను రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకూడదని అన్నారు. ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి చెత్తను అందిస్తే పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామాంజులు, మల్లేష్, నరేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## గంగ్వార్ వద్ద రోడ్డు ప్రమాదం..!

### బీహార్ కు చెందిన ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు..




**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
జహీరాబాద్ బీదర్ రోడ్డు, న్యాల్ కల్ మండలం, గంగువార్ గ్రామ ప్రధాన కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బీహార్ కు చెందిన ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. కూడలి సమీపంలోని ములాకత్ హెరిటల్ వద్ద ఓ ఖాళీ లారీ టర్న్ అవుతుండగా వెనకాల నుండి ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెటల్ కుంట గ్రామ శివారులోని ఓ పరిశ్రమలో కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న బీహార్ కు చెందిన ముగ్గురు యువకులు బికాస్ (21) పిన్ను (20), సైబ (19)లకు తీవ్రంగా గాయాలవ్వడంతో సంఘటనా స్థలంలో ఉన్న కొందరు వ్యక్తులు సమీపంలోని మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో సాధారణ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జహీరాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై చెల్లా రాజశేఖర్, పోలీస్ సిబ్బంది త్వరితగతిన సంఘటన స్థలం వద్దకు చేరుకొని గారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై తెలిపారు. గంగువార్ ప్రధాన కూడలి వద్ద ప్రధాన రోడ్డుపైనే విచ్చలవిడిగా వాహనాలను నిలపడం తోనే తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానిక యువకులు వాపోయారు.

## గొల్ల కురుమల సంఘము పిలుపుమేరకు ధర్నాకు వెలుతున్న నాయకుల అరెస్టు



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
హైదారాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ చౌక్ వద్ద గొల్ల కురుమల సంఘం పిలుపుమేరకు గొల్ల కురుమల ధర్నాకు వెలుతున్న నాయకులను జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేసిన అనంతరం సొంత పూచీకత్తుపై అరెస్టయిన వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గొల్ల కురుమల నియోజకవర్గ నాయకులు, బిఅర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా 2 వ విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నందుకు నిరసనగా ఇందిరాపార్కు వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న మమ్మలని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం చాలా బాధాకరం ఈ పద్ధతి సరైనది కాదని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, మేము అడుగుతున్నది ఈ యొక్క ప్రభుత్వం గొల్ల కురుమలను మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న హామీని ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫైనల్లో గెలుపొందిన తుమ్మన్ పల్లి జట్టు



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
కోహిర్లోని హాజరత్ మౌలానా మొయిజుద్దీన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఫైనల్ పోటీల్లో తుమ్మన్ పల్లి బ్రదర్స్ వర్సెస్ గడి ఫ్రెండ్స్ సీసీ మధ్య జరిగింది. మొదట బాటింగ్ చేసిన తుమ్మన్ పల్లి నిర్ణీత 8 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. అనంతరం గడి సీసీ 7.2 ఓవర్లలో 56 పరుగులకు అలౌట్ అవ్వడంతో 30 పరుగుల తేడాతో తుమ్మన్ పల్లి బ్రదర్ విజయం సాధించి టోర్నీని కైవసం చేసుకుంది.

## అయోమయంలో ఐడిఎస్ఎంటి కాలనీ ప్లాట్ల లబ్ధిదారులు

### సర్వేకు స్థానిక నాయకుల అండ ఉందని ఆరోపణలు



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 19 /అక్షరం న్యూస్**
జహీరాబాద్ పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ కి అటు ప్రక్కన ఉన్న ఐడిఎస్ఎంటి కాలనీ 158 సర్వే నంబర్ గల భూమిని సర్వే చేయడంతో, ప్లాట్ల లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది లో గల 158 సర్వే నంబర్ తో పాటు పలు సర్వే నవంబర్ లలో ఐడిఎస్ఎంటి కాలనీ గా లేఔట్ వేసి గతంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలోనే లబ్ధిదారులకు ప్లాట్లను విక్రయించారు. అట్టి ప్లాట్ల పై కోర్టు కేసు ఉండడం తో పాటు, ప్లాట్లు కొన్న వారి ఆర్థిక పరిస్థితి ఇల్లు నిర్మించుకునే స్థాయి లేకపోవడంతో, ఎక్కువ మొత్తంలో ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. ఇదిలా ఉండగా ఓ వ్యక్తి 158 సర్వే నంబర్ లో తనకు సంబంధించిన 10 ఎకరముల భూమి ఉన్నదని, సర్వే ద్వారా భూమి సరిహద్దులు గుర్తించడానికి కోర్టు అనుమతితో, పోలీసు అధికారుల సంరక్షణలో సర్వే చేయించారు. సర్వే చేసిన భూమిలో తమ ఇండ్లు, ప్లాట్లు ఉన్నాయని, తమకు ప్రభుత్వం విక్రయించిన భూమిలో ప్రైవేటు వ్యక్తి ఎలా సర్వే చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇందులో స్థానిక రాజకీయ నాయకుల అస్థం ఉన్నదని, ప్రజల పక్షాన ఉండవలసిన రాజకీయ నాయకులు కార్పొరేట్ సంస్థలకు అండగా ఉంటున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిదులు తమకు న్యాయం చేయాలని తమ ఇండ్లను, ప్లాట్లను కాపాడి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఖానాపూర్ లో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి చొరవ చూపుతా : కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి




**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ లో అంగన్వాడీ సెంటర్లను అభివృద్ధి చేసేందుకు తన వంతు చొరవ చూపుతానని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం రూ.35 వేల సొంత నిధులతో కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి పెయింటింగ్ పనులను చేయించారు. దీంతోపాటు రంగురంగుల బొమ్మలను ఆకర్షణయంగా ఏర్పాటు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులు రావడం కోసం ఆకర్షణీయంగా రంగురంగుల బొమ్మలను ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి తన వంతు చొరవ చూపుతానని వివరించారు.

## 17 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి వెల్లడించారు. వార్డు పరిధిలో మార్కెట్ యార్డ్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఆవరణలో వీధి దీపాలు లేక చీకటి వాతావరణం నెలకొంది. దీంతో విషయం కౌన్సిలర్ దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. ఈ మేరకు స్పందించిన కౌన్సిలర్ స్థానికంగా హైమాస్ట్ లైట్లు మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేయించారు. అనంతరం కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని అన్నారు. స్థానికంగా వీధి దీపాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని అధికారులతో చర్చించి వీధి దీపాలను ఏర్పాటు చేయించామని వివరించారు. దీంతో స్థానికులు కౌన్సిలర్ ఉషారాణికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్లు శ్రీకాంత్, రాజేష్, లోకేష్, కనకరాజు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు

### కూల్చివేతలను ఖండించిన స్థానిక ప్రజలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 19 / అక్షరం న్యూస్ :
మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి కాలనీలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టడాన్ని స్థానికులు తీవ్రంగా తప్పుపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. మణికొండ అల్కాపురి కాలనీలో గురువారం కూల్చివేతలు చేపట్టారు. దీంతో స్థానికంగా ప్రజలకు హైడ్రా అధికారులకు, నడుమ వాగ్వాదం చోటుచేసుకుంది. అల్కాపురి కాలనీలో అపార్ట్మెంట్లో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ షెటర్లను నిర్మించుకున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి రావడంతో అధికారులు స్పందించి ఆ నిర్మాణాలను కూల్చి వేసేందుకు గురువారం వచ్చారు. దీంతో ఒక్క సారిగా అధికారులు కూల్చివేతలు చేపట్టడం సమంజసంగా లేదని తెలుపుతున్నారు. ఓ బడా నాయకుడి ఒత్తిడి మేరకే కూల్చివేతలను చేపట్టారంటూ స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం అక్రమమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు కమర్షియల్ టాక్స్ ఎలా వసూలు చేశారో తెలపాలని వ్యాపారస్తులు డిమాండ్ చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు.

# హుస్నాబాద్ ప్రజలు నేటికి స్మరించుకునే

## గొప్ప వ్యక్తి ఎస్సై జాన్ విల్సన్ -ఏసిపి సతీష్ కుమార్



**హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 19(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మాజీ ఎస్సై జాన్ విల్సన్, సిఐ యాదగిరి 33వ వర్ధంతి కార్యక్రమాన్ని జాన్ విల్సన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బోయిని ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని జాన్ విల్సన్ విగ్రహానికి, సిఐ యాదగిరి చిత్రపటాలకు హుస్నాబాద్ ఏసిపి సతీష్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేద వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏసిపి సతీష్ కుమార్ మాట్లాడుతూ 1991 డిసెంబర్ 19 న విధి నిర్వహణలో ఓ బస్సులో వెళ్తుండగా మావోయిస్టులు పేల్చి వేసిన మందుపాతర ఘటనలో సిఐ యాదగిరి, ఎస్సై జాన్ విల్సన్ తో పాటు 18 మంది చనిపోయారని ఏసిపి సతీష్ తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు 33 సంవత్సరాలుగా ఎస్సై జాన్ విల్సన్ ను జ్ఞాపకం చేసుకుంటూ హుస్నాబాద్ లో జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ఎస్సై జాన్ విల్సన్ హుస్నాబాద్ లో కొద్ది కాలమే పనిచేసిన ఆయన ఆలంబించిన స్నేహపూర్వక విధానంతో హుస్నాబాద్ ప్రాంత ప్రజల హృదయాలలో చిరకాలంగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విధి నిర్వహణలో ముందుకెళ్తామన్నారు. మావోయిస్టుల ప్రభావం ఉన్న ఆ రోజుల్లోనే ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అవలంబించి, హుస్నాబాద్ ప్రజలు నేటికి స్మరించుకునే గొప్ప వ్యక్తి ఎస్సై జాన్ విల్సన్ అని అన్నారు.ఆయనను జ్ఞాపకం చేసుకుంటూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై మహేష్, పోలీస్ సిబ్బంది ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా ను మంత్రి పదవీ నుండి తొలగించాలి

- అంబేద్కర్ ను హేళన చేసిన అమిత్ షా క్షమాపనలు చెప్పాలి
- బిజెపి మనువాదాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాలు

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.19/ అక్షరం న్యూస్:**



అమిత్ షా ను మంత్రి పదవీ నుండి తొలగించాలని అంబేద్కర్ ను హేళన చేసిన అమిత్ షా క్షమాపనలు చెప్పాలని బాహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీసు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పుణ్యమా అని నేడు కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా తన స్థాయి మరచి, దిగజారుడుతనంతో పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ ను హేళన చేస్తూ మాట్లాడిన మాటలు తక్షణమే ఉపసంహరించుకోవాలని, నేడు ప్రజాస్వామ్య విధానాలను అవహేళన చేస్తూ పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం త్వరలోనే ప్రజాస్వామ్యం స్థానంలో మనువాదాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోందని, అదే జరిగితే 93 శాతం ప్రజలు గతంలో మాదిరిగా మళ్ళీ బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మొత్తానికి బీజేపీ ముసుగు తొలగిందని రాజ్యాంగ వజ్రోత్సవాల వేళ రాజ్యాంగ నిర్మాతనే అవమానించారని, ఆయన వ్యాఖ్యలు బీజేపీ కులవాదానికి, బహుజన వ్యతిరేక భావజాలానికి నిదర్శనమని విమర్శించారు. 240 లోక్ సభ సీట్లు వస్తేనే ఇలా ప్రవర్తిస్తున్నారంటే ...అదే 400 సీట్లు వస్తే అంబేద్కర్ స్మృతులను పూర్తిగా చేరిపివేస్తూ చరిత్రను తిరగరాసే వాళ్లేమో అని ఎద్దేవా చేశారు. పాపాలు చేసేవారు పుణ్యం కోసం ఆలోచిస్తారని దేశం, ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ గురించి ఆలోచించే వాళ్ళు అంబేద్కర్ నామాన్నే జపిస్తారని పేర్కొన్నారు. మనువాదులకు అంబేద్కర్ నచ్చరని అమిత్ షా వ్యాఖ్యలు దాన్ని మరోసారి నిరూపించయని పేర్కొన్నారు. బిజెపి వెంటనే స్పందించి అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, జగదీష్, రాయరాకుల నర్సింగరావు, పగవాల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు

# ఉపాధ్యాయులు కృషి చేయాలి


జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష

విద్యార్థులలో పఠనం ,గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు

ప్రతి రోజూ పాఠశాలలో 7,8వ పీరియడ్స్ లో రిమీడియట్ బోధన

ప్రాథమిక విద్య బలోపేతం పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన

పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -19 అక్షరం న్యూస్**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నాను.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, ప్రాథమిక విద్యను మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులంతా కలిసి కృషి చేయాలని , విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు బోధన ప్రక్రియలో కొన్ని లోటు పాట్లు గమనించడం జరిగిందని, వాటిని గుర్తించి అన్ని పాఠశాలలలో వీటిని అభివృద్ధి చేయుటకు జిల్లాలోని ఒక వెయ్యి 75 మంది ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు డిఆర్పీల ద్వారా 14 మండలాలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన ,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్ ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి జమాఅతే ఇస్లామీ హింద్ కృషి

సేవలోనే సంతోషాలు చేకూరుతాయి

చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి: బాలాజీ

మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరణ (ఇఖ్రా)చదువుతోనే ప్రారంభం : ఏస్.కే.బాసిత్



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /డిసెంబర్ 19/ అక్షరం న్యూస్:**

సాటి మనిషి సేవ లోనే మన సుఖసంతోషాలు దాగి ఉన్నాయని చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బానోత్ బాలోజీ అన్నారు. రుద్రం పూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవి తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకు జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ మరియు రామవరం శాఖ ఆధ్వర్యంలో వారికి నెల రోజులకు సరిపడా అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జమాతే ఇస్లామి హింద్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అనేక రకాలుగా సేవ చేయడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరణ ఇఖ్రా చదువుతో ప్రారంభం అయిందని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా జ్ఞానాన్ని ఆర్జించడం మానకూడదు అని ప్రవక్త ముహమ్మద్ తెలిపారు. అందుకే కులమతాలకు అతీతంగా విద్యాభివృద్ధికి జమాత్ కృషి చేస్తుందని అన్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి సర్వేశ్వర రావు నేటి అల్పాహారానికి సహాయం అందజేశారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఒక విద్యార్థికి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో లో జమాత్ సభ్యులు ముమ్మద్ షమీం ,రభ్బానీ, ఉపాధ్యాయులు గణేష్ , లక్ష్మీ, రాధ, రజియా సుల్తానా,వెంకటేశ్వరరావు, ఇంద్రా దేవి, దీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



**భద్రాద్రి కోత్తగూడెం/ఇల్లందు /డిసెంబర్ 19 (అక్షరం న్యూస్)**

ఇల్లందు మండలం లోని మాణిక్యారం గ్రామానికి చెందిన రామటేంకి నర్సయ్య వయస్సు 60 అనారోగ్యం తో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 3-30 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి,

## మానవత్వం చాటుకున్న.. యువజన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరామకృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 19 అక్షరం న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన రేణికుంట్ల సమ్మయ్య ఇటీవల కరీంనగర్ లోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన సమ్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని ఆర్థికంగా అందించి మానవత్వం చాటుకున్నారు. ఇందులో కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రానవేన క్రాంతి కుమార్ , దర్మూల రాములు,కొంతం మధుకర్, తాంద్ర సురేష్, బందెల శ్రీనివాస్, మద్దుల నరేష్, రాచకొండ రాజు, రేణికుంట భాస్కర్, రేణికుంట సాయి, తదితరులు ఉన్నారు

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 19 అక్షరం న్యూస్:**

హలో మాల ఛలో అసెంబ్లీకి తరలి రావాలని రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం తెల్లవారుజామున మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి మండలంలోని పోలీస్ స్టేషన్ తరలించారు.ఇందులో మాల సంఘ నాయకులు,మాదాసు సతీష్,గీసా రాజయ్య,మాదాసు చందు, చెవుల రాజయ్య ఉన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన.. మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 19 అక్షరం న్యూస్:**

మండలంలోని ఇటీవల మరణించిన కుటుంబాలను కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాస్ సతీష్, ఖలీముద్దీన్, మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య,రానవేన క్రాంతి . భూషణవేన లక్ష్మయ్య, మెట్టు శ్రీశైలం,పొట్యాల నరసయ్య ఉన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ...

**జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి లోని అమర్ నగర్ చౌరస్తా వద్ద జరుగుతున్న ఇందిరమ్మ



**ఇండ్ల దరఖాస్తుల సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 19 అక్షరం న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్

# ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్‌గా ఉండాలి గంజాయిని తరిమి కొట్టాలి

## విద్యార్థినుల భద్రతకోసం పోలీస్ అక్క పేరుతో మహిళ కానిస్టేబుల్ ఎంపిక.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -19(అక్షరం న్యూస్ )**
మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని,ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థులని చైతన్య పరచాలనే ఉద్దేశంతో మండలంలో ఏ ఎం ఆర్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో విద్యార్థులకు మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పొక్సో ,సైబర్ క్రైమ్స్,గంజాయి ఇతర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీలు,మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు.మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని,మైనర్ బాలికల పై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.విద్యార్థినులు మీ సమస్యలపై నేరుగా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేయండి...విద్యార్థినులు భద్రతయే లక్ష్యంగా జిల్లాలో అన్ని మండలాల్లో పోలీస్ అక్క పేరుతో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందని, ఈ పోలీస్ అక్క ఆయా మండలలో ఉన్న కళాశాలలు, పాఠశాలలతో కలుపుకొని ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేస్తు విద్యార్థినులు మీ సమస్యలపై పిర్యాదు అందగానే వెంటనే స్పందిస్తు అండగా నిలుస్తూ వారిలో ఆత్మవిశ్వాసం కలిగిస్తుందన్నారు.అంతే కాక జిల్లా షే టీం తో కలసి కళాశాలలు, పాఠశాలలతో మహిళ చట్టాలు, పొక్సో యాక్ట్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.
ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలి...గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీస్ శాఖ విన్నూత కార్యక్రమాలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ జాగిలాలు,గంజాయి కిట్ల సహాయంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ఈ సంవత్సరం 93 కేసులలో 211 మందిని అరెస్ట్ చేసి 41 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని గంజాయి పై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు.ప్రతి పాఠశాలలో, కలశాలలో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాధకద్రవ్యాలు, గంజాయి పై అవగాహన కల్పించడం జరిగిందని అందులో భాగంగా ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.సామాజిక మధ్యమాలకు దూరం ఉండాలి విద్యార్థిని విద్యార్థుల సోషల్ మీడియా(ఫేసుబుక్, ఇన్స్టా గ్రామ్)కు దూరంగా ఉండాలని,ప్రస్తుతం మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు,సోషల్ మీడియా వేధింపులు ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425 సమాచారం ఇవ్వగలరని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి లు శాలువ తో సత్కరించారు. అనంతరం నామపూర్, చీకోడ్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాలకు సిసి కెమెరా లను గూడ రమేశ్వర్ రెడ్డి వితరణ చేయడం వాటిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్ , షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి ప్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి మామిండ్ల అంజనేయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందజేసిన జీపీ కార్మికులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 19:**
హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 17 జరిగిన ధర్నాకు తరలి వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా ఈ నెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సమ్మె నోటీసును మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లుతో పాటు ఎంపీడీవో శ్రీ నివాసులుకు జీపీ కార్మికులు గురువారం అందజేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్, ప్రధాన కార్యదర్శి నల్ల రాజయ్య, రాపోలు రాజ్ కుమార్, మహమ్మద్ అజ్మత్, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు

# పోరాటంతోనే హక్కును సాధించాలి

## ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి... తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 19.**
పోరాటంతోనే తమ హక్కును సాధించుకోగలరని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గతంలో చెప్పిన హామీని నెరవేర్చాలని తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ భారాస నాయకులు మంగళంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న అధ్యక్షతన చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 14 రోజులకు చేరుకున్నాయి. ఈ సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు చేసిన అనంతరమే, ఎంతమంది అతిరాజ మహారాజులు అడ్డుకున్న పోరాటలతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు పోరాటాలతోనే తమకులు సాధించాలని సూచించారు. గతంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తాము అధికారంలో రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఇంతవరకు తాము చెప్పిన హామీని నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పేదొకటి చేసేది మరొకటి అనే విధముగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ విషయాన్ని రాష్ట్ర అసెంబ్లీలో భారాస నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు




మాట్లాడడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంతవరకు రాష్ట్రంలో విద్యామంత్రి లేకపోవడం విశారకరమన్నారు. విద్యాశాఖలో సమస్యలు ఎవరికి విన్నవించుకోవాలో తెలివను పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.
తక్షణమే ముఖ్యమంత్రి చొరవ తీసుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో భారాస పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమరణం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో సమగ్ర శిక్ష ఉద్యోగులను, తదితరులు కూర్చున్నారు. వారికి వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు సంఘీభావం తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అదనముగా బస్సుల సంఖ్య పెంచాలి

### -ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 19 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వున్న గ్రామాలకు బస్సుల సంఖ్య పెంచి నడపాలని బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ కళాశాలల పాఠశాలల సమయంలో పొద్దున, సాయంత్రం విద్యార్థుల కోసం అధికంగా బస్సులను సమయానికి నడిపించాలని విద్యార్థులు సాయంత్రం వేళలో రెండు మూడు గంటలు బస్సుల కోసం వేచి ఎదురు చూస్తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలని గంటల తరబడి బస్ స్టాప్ లో విద్యార్థులు ఎదురుచూస్తూ ఉంటే వాళ్ళు ఇంటికి వెళ్లి ఎప్పుడు చదువుతారని ప్రశ్నించారు. బస్సుల సంఖ్యను పెంచి సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వున్న గ్రామాలకు బస్సులను నడిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు బస్సులలో నిలబడడానికి స్థలము లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తొందరలోనే అకాడమిక్ ఇయర్ ముగుస్తుందని విద్యార్థుల పరీక్ష సమయాలకు అత్యధికంగా బస్సులు నడిపించాలని ఇప్పటికీ కొన్ని గ్రామాలకు బస్సులు వెళ్లడం లేదని అలాంటి గ్రామాలకు కూడా బస్సులు నడిపించాలని అన్నారు. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు, నవీన్, ముగ్ధం అనిల్ గౌడ్, తడిగోపుల వినయ్, సామల శ్రీకాంత్, శ్రీనివాస్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభను

## జయప్రదం చేయండి ....ఎస్.కె లాల్ మియా



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)**
తల్లాడా మండల కేంద్రంలో ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె లాల్ మియా మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ఆటో మరియు మోటార్ కార్మికుల పరిస్థితి దినదిన గండంగా నూరేళ్ల ఆయుషుగా తయారైంది. రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికులు నేడు ఆటో అడ్డాలపై కూర్చొని దీనస్థితిలో ఆలోచనలో పడ్డారు. ఈరోజు రాత్రి నేను ఇంటికి వెళదామా. కుటుంబాన్ని చూస్తానా. ఇంట్లో అవసరాలకు బండి కిరాయికి డబ్బులు సంపాదిస్తానా. నా ఆటోలో ప్యాసింజర్ లో ఎక్కుతారా లేదా అని ఆలోచించే పరిస్థితి దాపరించింది. నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా కార్మిక వర్గాన్ని వంచించే ప్రభుత్వాలేనని నేడు అర్థం అవుతున్నది ఉచిత హామీలతో వదరగొడుతూ అబద్దాలతో పాలన చేస్తూ ఓట్లను కొల్లగొడుతున్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించే చర్యలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలైనా మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన మొదలైంది. నాడు హైదరాబాదు నగరానికి పరిమితమైన ఆటోలు నేడు రాష్ట్రంలో ప్రతి పట్నంలో ప్రతి మారుమూల పల్లెలో ఆటోరంగం విస్తరించింది. ఆర్టీసీ తర్వాత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న అతిపెద్ద రెండవరంగం ఆటోరంగం రాష్ట్రంలో సుమారు 6.5 లక్షల ఆటోలు ఉన్నాయనేది లెక్కలు చెబుతున్నాయి. రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్నది దీని మూలంగా అసంఘటిత రంగం లో కార్మిక వర్గం పెరుగుతున్నది స్వయం ఉపాధి పై ఆధారపడి జీవించే పరిస్థితి ఏర్పడింది. పర్యావరణ పరిరక్షణ పేరుతో డీజిల్. పెట్రోల్. వాహనాల స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచే విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తున్నది అయితే అడ్డగోలుగా ఆటోలను తొలగించడం కాదు పాత ఆటోల స్థానం ఎలక్ట్రికల్ వాహనాలు ప్రభుత్వం సబ్సిడీతో అందించాల్సిన అవసరం ఉన్నది అడ్డగోలుగా ఆటో రేట్లు పెంచి ఆటో ఫైనాన్స్ డీలర్ జేబులు నింపే విధానం చర్యను వ్యతిరేకిస్తున్నాం. 1997లో ఏర్పడ్డ తెలంగాణ ప్రగతిశీల ఆటోలు మోటార్ వర్కర్స్ యూనియన్ నేడు తెలంగాణ రాష్ట్ర మంతా విస్తరించింది ఆటోతోపాటు ఆటో ట్రాలీ. డీసీఎం. స్కూల్ వ్యాన్. ప్రైవేటు స్కూల్ బస్. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో బొగ్గు రవాణా చేసి లారీ తదితర రంగాల్లో కి విస్తరించింది. కనీస వేతనాలు ఈఎస్ఐ. పిఎఫ్ తదితర చట్టపరమైన ప్రయోజనాలు వీరికి అందటం లేదు. తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దొడ్డి కొమరయ్య హాల్లో డిసెంబర్ 22 ఉదయం 10 గంటలకు జరిగే మహాసభలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నారపోగు రమేష్ ఎక్కిరాల అప్పారావు ఈలపోలు కృష్ణ రామారావు శ్రీను పుల్లారావు మురళి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన చిన్నారిని ఆశీర్వదించిన...

### మండల యువజన విభాగం నాయకుడు కటిక కిరణ్ కుమార్



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన లకావత్ వంశీ శ్రీమతి కల్పన దంపతుల కుమారుడు శ్రీరామ్ అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, చిన్నారిని అక్షింతలు వేసి దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూము నరసింహారావు, కటికి కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ కుమార్, భూక్య అంజయ్య, బుచ్చిబాబు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జిల్లా స్థాయి సీ.ఎం కప్ పోటీలు

## పోటీలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ వేణు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),డిసెంబర్ 19. అక్షరం న్యూస్.**
క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ప్రతిభను మెరుగు పరుచుతాయని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా సీ.ఎం. కప్ కబడ్డీ,వాలీబాల్ ఖో ఖో పోటీలు డి వై ఎస్ ఓ సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వేణు మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని,క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ప్రతిభను మెరుగు పరుచుతాయని అన్నారు. ఇంటర్మీడియట్ అధికారి కల్పన మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లని ఇక్కడ నుంచి ఆడే క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని, అదేవిధంగా సుల్తానాబాద్ లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని, ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతగా క్రీడాకారుడు కాబట్టి క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీ.ఎం. కప్ నిర్వహిస్తున్నారని, గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని అన్నారు.పెద్దపల్లి జిల్లా డి.వై.ఎస్.ఓ సురేష్ మాట్లాడుతూ సీ.ఎం. కప్ క్రీడా పోటీలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని క్రీడాకారులకు అవసరమయ్యే వసతులను కల్పించడం జరిగిందని, గెలిచిన క్రీడాకారులకు బహుమతులు కూడా అందించడం జరుగుతుందని, మంచి ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్రోజు శ్రీనివాస్, పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, ప్రణయ్, సంధ్య, లక్ష్మణ్, ఆసియా, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్, సీనియర్ క్రీడాకారులు బైరగోని రవీందర్, ముస్తఫా, సంపత్, సత్యం ,ఇక్బాల్, శివ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను. గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి తనిఖీ చేపట్టారు.నీఖీ లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ గారు డిసిపి , ఎసిపి కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు .అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ గారు సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ గారికి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిం చాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి దికిపిఐ చేతన ఐపిఎస్.,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండము ఎస్ఐ సంధ్యారాణి ,ఎన్టి పిసి ఎస్ఉ ఉదయ్ కిరణ్ ,అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉన్నారు.

# పిల్లల్లో జన్యుపరమైన రుగ్మతలను ముందుగానే గుర్తిచవచ్చు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.19/ అక్షరం న్యూస్:**

జన్యుపరమైన రుగ్మతలను గుర్తించేందుకు ప్రసవం అయిన 2రోజుల్లోపు పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ హాల్లో వారసత్వ జన్యుపరమైన రుగ్మతల సంస్థ మరియు హాస్పటల్స్ వారి ఆధ్వర్యంలో మాతృ సంబంధమైన మరియు పిల్లలలో వచ్చు సాధారణ వారసత్వ జన్యుపరమైన రుగ్మతల పై వైద్యాధికారులకు మరియు స్టాఫ్ నర్స్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డిఎం.హెచ్.ఓ మాట్లాడుతూ మూడు నెలలలోపు పిల్లలలో వచ్చు జన్యుపరమైన రుగ్మతలకు కారణాలు కనుగొనుటకు లేబరేటరీ పరీక్షలు నిర్వహించాలని, పిల్లలోవచ్చు రక్తహీనత జీసీడీపీ లోపం వలన కలుగుతుందని తెలిపారు. మెటబాలిక్ బయోటెక్నాలజీ ఆధారంగా ఇట్టి వాటిని గుర్తించవచ్చుఅని, ప్రతి డెలివరి వైద్యులు, స్టాఫ్ నర్సు పర్యవేక్షణలో జరగాలని కోరారు. ఇట్టి కార్యక్రమములో జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. రాధ మోహన్, డైరెక్టర్ ఇన్ట్యూట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. విజయలక్ష్మి, డా.బి. బాలాజీ,డా. మధువరన్, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం పేదలకు చేరువ చేయాలి

## ఏజెన్సీ ప్రాంతంలో ఆస్పత్రి ఏర్పాటు అభినందనీయం సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్ కె సాబీర్ పాషా

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.19/ అక్షరం న్యూస్:**



కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు పేదలకు చేరువ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని గణేష్ టెంపుల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ప్రైవేట్ ఆస్పత్రిని గురువారం అయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని సౌరకార్యాలు ఉన్న ఆస్పత్రులు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితిలో రోగులు హైదరాబాద్, ఖమ్మం వంటి నగరాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతు న్నారని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు తమ సేవలను మెరుగుపర్చు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ధనార్జనకు కాకుండా సేవా దృక్పథంతో వైద్య శాలలు కొనసాగించాలని సూచిం చారు. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా వున్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదిత్య ఆస్పత్రిని నెలకొల్పి పేదలకు వైద్యసేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సర్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ రావి మమత, కౌన్సిలర్లు, నాయకులు, వైద్యులు ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, నాగరాజు, కోనేరు చిన్ని, విజయ్, సత్యనారాయణ చారి, పిడుగు శ్రీను, రవీందర్, మసూద్, రజాక్, కాసుల వెంకట్, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ని సందర్శించిన..వేదవ్యాస స్కూల్ విద్యార్థులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 19 అక్షరం న్యూస్:**

మండలంలోని వేదవ్యాస హై స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ విసిట్ లో భాగంగా గురువారం మండలంలో పోలీస్ స్టేషన్ ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ విద్యార్థులకు పోలీస్ వ్యస్థలో గల విభాగాలు,అధికారులు వారి విధుల గురించి చాలా చక్కగా వివరించారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ గలా భావి భారత పౌరులుగా ఎదగడానికి పలు సలహాలు ఇచ్చారు.అలాగే సొసైటీలో జరుగుతున్న పలు మోసాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో తెలుపుతూ తగు సూచనలు ఇచ్చారు.విద్యార్థులు సెల్ఫోన్లు అసలే వాడొద్దని అన్ని అనర్థాలకు సెల్ ఫోనే కారణమని ఇది తల్లి దండ్రులు గుర్తించాలని సూచించారు.అలాగే విద్యార్థులకు సోసైటీ లో పలు అంశాలపై అవగాహన కొరకు పలు ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహిస్తున్న వేదవ్యాస హై స్కూల్ యాజమాన్యాన్ని ఎస్ఐ వెంకటేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహిళా కానిస్టేబుల్ రజని, స్టేషన్ సిబ్బంది మరియు వేదవ్యాస పాఠశాల కరస్పాండెంట్ జూపాక సౌమ్య మహేష్,ప్రిన్సిపాల్ కోట సదయ్య,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మెట్టు శ్రీకాంత్,తాటికంటి కావ్య,డ్రైవర్ కదం అశోక్ పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి దోహద పడని గిర్జన దర్బార్ ఎందుకు.తుడుందెబ్బ

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 19(అక్షరం న్యూస్)**



ఉమ్మడి మండలాల్లో ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం నెల కొల్పిన సమీకృత గిర్జనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ ) ఏర్పాటు అయి సుమారు నలబై ఏళ్ళు పై బడి అవుతున్నా దోపిడీ పాలకుల కబంధ హస్తాల్లో బంధీ అయి ఆదివాసీ గిర్జనుల అభివృద్ధి కి ఏ మాత్రం పాటు పడలేదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆందోళన వ్యక్తం చేస్తుంది ఐటిడిఏ అనే సంస్థ ద్వారా అనేక పథకాలను ప్రవేశ పెట్టినా ఆయా శాఖల అధికారుల ప్రోత్సాహం తోనే అవి దళారుల వశం అవుతూ ఉన్నాయనే వాస్తం అవగతం అయినా ఆ కార్యాలయం లో పని చేసే అధికారులకు కళ్ళకు కనపడినా ఏమి కనబడిని విధంగా రాజకీయ కనుసన్నల్లో పనిచేయడం అలవాటు పడిన అధికారులు ఇలాంటి కార్యాలయం లో అవతారం ఎత్తడం సిగ్గుచేటని ఇప్పటి కైనా పిఓ గారు దృష్టి సారించి నిర్వహించ బోయే గర్జానా దర్బార్ లో వచ్చే పిర్యాదు లను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా చూడాలని ఐటీడీఏ అధికారులు ఆదివాసీ గి రజనుల సంక్షేమం కోసమే పని చేసే విధంగా పాటు పడాలని లేని పక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన ఉధృతం చేస్తామని ఆదివాసీ గిర్జనులు సైతం గిర్జన దర్బార్ లో పాల్గొని సమస్య లు విన్నవించు కోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు

# హార్ట్ బీట్ ఫౌండేషన్ వారి గాయత్రి విద్యానికేతన్‌లో సంగీత విభావరి




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో హార్ట్ బీట్ ఫౌండేషన్ ఫర్ ది విజువల్లీ ఇంపైర్డ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అవయవాలు సరిగా ఉండి కూడా జీవితంలో ఏమీ సాధించలేని వారికన్నా చూపు లేకున్నా ఆత్మవిశ్వాసంతో తమ కళను సాకారం చేసుకునే దిశగా సాధన చేసి తమ అద్భుతమైన గాత్రంతో పాటలు పాడడం మిమిక్రీ చేయడం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విషయాలు చెప్పడం నిజంగా అభినందనీయం అన్నారు స్వయంగా అంధుడైన నిర్వాహకులు కేవలం తన కోసమే ఆలోచించకుండా ఇతరులపై ఆధారపడకుండా ఎంతో మంది అంధులకు సహాయం చేస్తూ వారి జీవితాలకు వెలుగును ఇచ్చే దిశగా కృషి చేస్తున్న హార్ట్ బీట్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు ఇలాంటి సంస్థకు చేయూతగా మన పాఠశాల విద్యార్థులు కూడా తమకు తోచినంతగా విరాళాలు సేకరించి వారికి అందించాల్సిందిగా విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ విభావరిలో గాయనీ గాయకులు పాడిన పలు పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి పిల్లలంతా చప్పట్లతో గాయకులను ఉత్సాహపరిచారు ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం ఫౌండేషన్ నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆకస్మికంగా ఎదురయ్యే ఉపద్రవాలను ఎదుర్కోవడానికి ప్రజలకు అవగాహన





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఆకస్మికంగా ఎదురయ్యే ఉపద్రవాల నుండి బయటపడడంపై జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ( ఎన్ డి ఆర్ ఎఫ్ ) ఆద్వర్యంలో సప్తగిరి కాలనీ లో గురువారం స్థానికులకు అవగాహన కల్పించారు . ప్రమాదవశాత్తు నీళ్ళల్లో జారి పడడం , పిడుగులు పడడం , వరదలు రావడం వంటి విపత్తులు ఎదురయినప్పుడు బాధితులు , చుట్టు ప్రక్కల వారు ప్రతిస్పందించాల్సిన తీరుపై జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ప్రతినిధులు అవగాహన కల్పించారు. అలాగే గ్యాస్ సిలిండర్ మంటలు, కరెంట్ షాక్ వంటి ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుండె పోటు వచ్చినప్పుడు సి పి ఆర్ చేయడం గురించి కూడా ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు . ఎన్ డి ఆర్ ఎఫ్ పదవ బెటాలియన్ ( విజయవాడ ) కమాండర్ ఐ ఎన్ ఎస్ పి బబ్లు బిశ్వాస్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ ప్రసాద్ , ఫైర్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ మండల విద్యాధికారి చంద్రయ్య , , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు , సానిటరీ సూపర్ వైజర్లు , నగర పాలక సంస్థ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు. కాగా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం గతంలో వరద ముంపు కు గురయిన లోతట్టు ప్రాంతాలతో పాటుగా గోదావరి నదీ తీరాన్ని సందర్శించింది. లోతట్టు ప్రాంతాల్లో వరద నివారణ అలాగే సహాయక చర్యలు చేపట్టడంపై ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రతినిధులు అధికారులకు అవగాహన కల్పించారు.

# ఖమ్మంలో ఈ నెల 26న జరిగే సిపిఐ నూరేళ్ల వార్షికోత్సవ ర్యాలీని..

## జయప్రదం చెయ్యండి విస్తృత ప్రచారం దొండపాటి...




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)**
ఈనెల 26వ తారీకు ఖమ్మంలో ఖమ్మంలో జరిగే సిపిఐ నూరేళ్ల వార్షికోత్సవ భారీ ర్యాలీని కొనిజర్ల మండలం నుంచి పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు గురువారం నాడు కొనిజర్ల మండలంలో దిద్దుపూడి పలిపాడు కొణిజర్ల చిన్న గోపతి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం సందర్భంగా జరిగినసిపిఐ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు సుదీర్ఘమైన పోరాటాలతోని పేద ప్రజల ప్రయోజనమే లక్ష్యంగా నిరంతరం పోరాడే సిపిఐ నేటి తరాలకు స్పూర్తిదాయకంగా నూరేళ్ల వసంతాలతో ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కు కొమ్ముగాస్తు అనేక పోరాటాలతో సాధించుకున్న ప్రజాప్రయోజనాల చట్టాలను రద్దు చేయటం దురదృష్టకరమని వారి ఆరోపించారు. రానున్న కాలంలో దేశంలో పేద ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురిగానున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజా విశ్వాసాలు కూలిపోవడం ఖాయమని వారు తెలిపారు. ఇళ్ల స్థలాలు ఇల్లు రేషన్ కార్డులు పెన్షన్లు విద్య వైద్యం కనీస సౌకర్యాల కనిపించడంలో పాలకులు విఫలమయ్యారని వారు విమర్శించారు ప్రచారమే ప్రాణపయంగా పరిపాలన కొనసాగిస్తూ లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై భారాల మోగుతూ అవినీతి అక్రమాలకు పాలు పడుతున్నారని వారు పేర్కొన్నారు నీతి నిజాయితీని గాలికి వదిలేసి తమ ప్రయోజనాలే లక్ష్యంగా పరిపాలకుల పరిపాలన కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల చైతన్యవంతం తోని తమ సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘ చరిత్ర కలిగిన సిపిఐ నూరేళ్ల వసంతాల స్ఫూర్తితో మరో శక్తివంతమైన సమరశీల పోరాటాల కు యావత్తు ప్రజలు సమయుత్వం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శి స్వర్ణ రమేష్ రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య సిపిఐ నాయకులు పుట్టా సత్యనారాయణ తుప్ప త రామారావుగుడ్ గర్ల్ గిరి అడపా కృష్ణయ్య ప్రసాద్ ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం. కప్ జిల్లా స్థాయి జూడో, రెజ్లింగ్ పోటీలు




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 19, అక్షరం న్యూస్.**
జిల్లా క్రీడా శాఖ, పెద్దపెల్లి జిల్లా జూడో, రెజ్లింగ్ క్రీడా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీ.ఎం. కప్ 2024 జిల్లా స్థాయి జూడో, రెజ్లింగ్ ఎంపిక పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలను సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి ఎస్ సురేష్, జిల్లా వాలీబాల్ సంఘం, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, పెద్దపెల్లి జిల్లా జూడో సంగం అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనువాస్, పెద్దపెల్లి జిల్లా పేటా సంగం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్ , దాసరి రమేష్, పెద్దపెల్లి జిల్లా జూడో , రెజ్లింగ్ క్రీడా సంఘాల కార్యదర్శులు సిలివేరి మహేందర్ వంశీ, ఫిజికల్ డైరెక్టర్లు కడారి రవి, ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, పెద్దపెల్లి జిల్లా జూడో సంగం ప్రతినిధులు అడ్డగుంట రాజేందర్, మంద శ్రీనివాస్ లతోపాటు వివిధ మండలాల నుంచి వచ్చిన రెజ్లింగ్ జూడో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చట్టసభల్లో స్థానం కల్పించాలి...

## సిపిఎం పార్టీ పురపాలక సంఘ ఫ్లోర్ లీడర్ సుర్నపు సోమయ్య.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 19.**



దివ్యాంగులకు చట్టసభల్లో స్థానం కల్పించాలని సిపిఎం పార్టీ పురపాలక సంఘ ఫ్లోర్ లీడర్ సుర్నపు సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో దివ్యాంగుల 9వ వార్షికోత్సవాన్ని మెప్మా జిల్లా అధ్యక్షులు సారయ్య అధ్యక్షతన ఘనముగా జరుపుకున్నారు. వార్షికోత్సవ పురస్కరించుకొని కేకు కట్ చేసి సామ్రాజ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బలహీన వర్గాలకు, మైనార్టీలకు ఏ విధంగా ప్రాతినిధ్యం కనిపిస్తున్నారో, అదేవిధంగా దివ్యాంగులకు స్థానం కల్పించాలని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం టేలిండర్లకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన విధంగా, దివ్యాంగులకు కూడా చట్టసభల్లో స్థానం కల్పించాలని అన్నారు. ఇంచార్జ్ పురపాలక సంఘ కమిషనర్ చిప్ప ఉపేందర్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ మెప్మా పిడి విజయ లు మాట్లాడుతూ ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను దివ్యాంగులు సద్వినింగం చేసుకొని ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని సూచించారు. మహబూబాబాద్ పురపాలక సంఘ పరిధిలోని దివ్యాంగులు సుమారు 100 గ్రూపులుగా ఉన్నట్లు తెలిపారు. వారు ప్రతి మాసం సమావేశాలు ఏర్పాటు చేసుకుని తమ సమస్యలపై చర్చించుకోవాలని సూచించారు. పొదుపు సంఘాల పనితీరు, ప్రభుత్వం ధర తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను తీసుకున్నవారు, ప్రతి నెల నెల తిరిగి జమ చేయాలని దానికి సమావేశంలో చర్చించుకోవాలని తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు నూతనముగా ఎన్నుకొని సంఘాల అభివృద్ధి కోసం కృషి చేసుకోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కోశాధికారి అమీర్ భాష, కార్యదర్శి సందీప, అధ్యక్షులు జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ తరగతుల నిర్వహణకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వం..




**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం రాపర్తి నగర్ 1 వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల ఖమ్మం బాలికలు – 1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేక సహకారం అందించారు . ఈ సందర్భంగా, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక సౌకర్యం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ఆధునిక సాంకేతికత ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. “ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అలాగే గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు,” అని చెబుతూ పాలేరు నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్దుతున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమరో భాగంగా ప్రిన్సిపల్ అఖిల మాట్లాడుతూ, ఈ డిజిటల్ పరికరాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన గౌరవ మంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. “ఈ సదుపాయం విద్యార్థుల స్థాయి పెంచడమే కాకుండా, వారి భవిష్యత్‌కి బలమైన పునాది వేస్తుంది,” అని అలాగే ఈ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉత్తేజాన్ని అందించి, వారిలో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడింది అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్ ,1 వ డివిజన్ కార్పొరేటర్ తేజవత్ హుస్సేన్, అనంత రాములు ,కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులుతో పాటు ప్రిన్సిపల్ అఖిల పాల్గొన్నారు.

# మంగలి కాలనీ వరకు డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి...

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 19.**




నెహ్రు సెంటర్ నుండి మంగలి కాలనీ వరకు డివైడర్, సెంటర్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పురపాలక సంఘ సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ సుర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణం సిపిఎం టు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పురపాలక సంఘ ఇన్చార్జి కమిషనర్ డి ఈ ఉపేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ సెంటర్ నుండి రజాల్ పేట వరకు రోడ్డు వెడల్పులో భాగంగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఇండ్లను కోల్పోయారు. అయినా సెంట్రల్ లైటింగ్ వస్తుందని సంతోషపడి అభివృద్ధికి ఆటంకం కాకుండా ప్రజలు ఉన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు మాత్రం మాట తప్పి ఇప్పుడు నెహ్రూ సెంటర్ నుండి బాబు నాయక్ తండ క్రాస్ వరకే డివైడర్ సెంటర్ లైటింగ్ చేస్తామని చెప్పడం శోషనీయమని విమర్శించారు ఆ రోడ్డులో ఎక్కువ శాతం నిరుపేదలు నడుస్తారు పత్తిపాక మంగలి కాలనీ సాంక్రియ తండా ప్రజలకు డివైడర్ సెంట్రల్ లైటింగ్ అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. వెంటనే నెహ్రూ సెంటర్ నుండి మంగలి కాలనీ వరకు డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు లేనియడల పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తమని హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, టూ టౌన్ కమిటీ సభ్యులు నక్క సైదులు, ఎర్ర శ్రీనివాస్, ఎస్ కే తజ్జు,ఎండి రజాక్, లాలయ్య,పులుగుజు వెంకన్న, మందుల మహేందర్, తదితరులు ఉన్నారు.

# ఇచ్చినహామీలను నెరవేర్చడంలోకాంగ్రెస్ విఫలం

## బీజేపీ రాష్ట్ర నాయకుడు ఊడుగుల రమేష్



**జనగామజిల్లా /రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 19:**
రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఊడుగుల రమేష్ అన్నారు. మండలంలోని మండేలగూడెం గ్రామంలో గురువారం జరిగిన బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక కార్యక్రమానికి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్న దీమాను వ్యక్తం చేశారు. అంతకు ముందు జరిగిన ఎన్నికలలో బూత్ అధ్యక్షుడిగా ద్యాగల రాజన్న, ప్రధాన కార్యదర్శిగా అరవింద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, గాదె ఉపేందర్, బోళ్ల అఖిల్, రాజ్ కు మార్, గుజ్జుల సత్యనారయణ. పంతుల జయరాం, అనిల్ కుమార్. అజయ్, నవీన్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు



# నేడు.. ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి క్యాంపు కార్యాలయం లో శుక్రవారం అందజేయనున్నారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ ఆఫీస్ లో ఉదయం 10:30 గంటలకు లబ్ధిదారులకు పంపిణీ ఉంటుంది. ఆధార్ కార్డులు వెంట తీసుకొని సకాలంలో హాజరుకావాలని.. గురువారంక్యాంప్ ఆఫీస్ నుంచి ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు.

# జానపద కళాకారుడు మొగిలయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)**
వరంగల్ జిల్లా దుగ్గొండి వాసి, జానపద కళాకారుడు మొగిలయ్య మృతికి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేసారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య గురువారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. “బలగం” సినిమాలో మొగిలయ్య తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయటంతో పాటు జానపద కళారంగానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. మొగిలయ్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జానపద కళారంగానికి చిరస్మరణీయమైన వ్యక్తిగా మొగిలయ్య పేరు నిలిచిపోతుందని నామ పేర్కొన్నారు.

# ఆటో కార్మికులపై మాజీ మంత్రి కేటీఆర్ వి మొసలి కన్నీళ్లు..

## కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



ఖమ్మం/ వైరా డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)
రాష్ట్రంలోని ఆటో కార్మికులపై మాజీ మంత్రి కేటీఆర్ ముసలి కన్నీరు కారుస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆటో కార్మికుల పై చిత్తశుద్ధి ఉంటే గత పదేళ్లలో కేటీఆర్ వారికోసం ఏంచేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఆటో కార్మికులకు ఏటా12వేల రూపాయలు ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని, బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం వల్ల ఈ ఏడాదికొంత ఆలస్యమైనప్పటికి నిత్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఆటో కార్మికులకు అండగా నిలుస్తారని తెలిపారు. ఆటో కార్మికులు బిఆర్ఎస్ మాటలు నమ్మవద్దని సీఎంకి అండగా నిలవాలని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్ )డిసెంబరు 19:**
త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కోమల్ల కాంగ్రెస్ గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్లపల్లి కు మారస్వామి, ఉపాధ్యక్షుడిగా పెంటగట్టమల్లు, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి యాదగిరి, సహాయ కార్యదర్శులుగా మారోజు లక్ష్మీనారయణ, నీల సంపత్, కోశాధికారిగా బాల్నే పరుశరాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నిక కార్యక్రమానికిముఖ్య అతిథులుగా హాజరైన రాంబాబు. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మేకల నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బంద క మార్, తోటకూరి రమేష్, గోపాల్ కిషన్రావు, సుల్తాన్ నర్సింహా రెడి, బొల్లపల్లి మధుసూదన్, తాటికొండ వెంకటేష్,మ ల్లీబార్జున్, ఉపేందర్, వెంకటస్వామి, నర్సిరెడ్డి, సత్తయ్య, సంపత్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పతనం వైపు పయనిస్తోన్న
# పాల్వంచ పట్టణం

- పాల్వంచలో తగ్గిన భూముల కొనుగోలు మరియు అమ్మకాలు, ఇళ్ళ నిర్మాణం
- పాల్వంచ మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి ఎటువంటి కేసు హైకోర్ట్ లో పెండింగ్ లో లేదు,
- పాల్వంచ పట్టణం ఏజెన్సీ ప్రాంతమా లేక నాన్ ఏజెన్సీ ప్రాంతమా అన్న విషయంలో సరైన అవగాహన లేని అధికారులు...
- అస్తవ్యస్తంగా అధికారుల పనితీరు.... స్థానిక ఎమ్మెల్యే పెత్తనం....
- ఏజెన్సీ మధ్యలో ఓకే ఒక నాన్- ఏజెన్సీ ప్రాంతం పాల్వంచ....
- గ్రామపంచాయితీగా వున్న పాల్వంచ 1987 వ సంవత్సరంలో మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది...
- వచ్చిన ప్రతి ఎమ్మెల్యే పాల్వంచ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ప్రముఖ న్యాయవాది :జలసూత్రం శివరాం ప్రసాద్





భద్రాద్రి జిల్లా /పాల్వంచ /డిసెంబర్.19/ అక్షరం న్యూస్

పాల్వంచ పట్టణం.... కుగ్రామ స్థాయి నుండి నేడు పారిశ్రామిక పట్టణంగా మారటానికి అనేక సంవత్సరాలు పట్టింది. ఇంత అభివృద్ధి వెనుక అనేక మంది కృషి వున్న మాట వాస్తవం. అన్నింటికి మించి చుట్టూ విస్తరించివున్న ఏజెన్సీ మధ్యలో ఓకే ఒక నాన్....ఏజెన్సీ ప్రాంతంగా వుండటం కూడా పాల్వంచ వ్యాపార పరంగా మరియు పారిశ్రామికంగా ముందంజ వేయటానికి కారణం. గడచిన ఏడు దశాబ్దాలుగా పాల్వంచ గ్రామం అనేక రూపాలు సంతరించుకొని, ఎన్నో పారిశ్రామిక సంస్థలు ఏర్పడి వైశాల్యంలో ఎంతో పెరిగింది. పట్టణం చుట్టూతా నివాస ప్రాంతాలు పెరిగి జనాభా గణనీయంగా పెరిగి, ఒకప్పుడు గ్రామపంచాయితీగా వున్న పాల్వంచ 1987 వ సంవత్సరంలో మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది.

## పరిశ్రమలే పాల్వంచ పట్టణ ప్రగతికి కారణం

కేటీపియస్, నవభారత్, ఏపి స్టీల్స్ లాంటి అనేక పరిశ్రమలు పాల్వంచ పట్టణ ప్రగతికి దోహదకాలుగా చెప్పుకోవచ్చు. పారిశ్రామిక ప్రగతి వల్ల పట్టణం కూడా అనేక రకాలుగా విస్తరించి పట్టణ ప్రజల ఆర్థికంగా నిలదొక్కుకోవటమే కాకుండా, ఇతర ప్రాంతాలనుండి కూడా వలస వచ్చిన వారితో పాల్వంచ పట్టణం అభివృద్ధి చెందింది. అనేక విద్యా సంస్థలు కూడా రావటంతో పాల్వంచ పట్టణం ఇప్పటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అతి పెద్ద విద్యా కేంద్రంగా మారింది.

పాల్వంచ కుగ్రామం నుండి పంచాయితీగా, మేజర్ పంచాయితీగా తదుపరి మున్సిపాలిటీగా రూపాంతరం చెంది రాష్ట్రంలోనే అత్యధిక కెపాసిటీ గల విద్యుత్ కేంద్రం,అనేక భారీ,మధ్య తరహా మరియు చిన్న పరిశ్రమలు,విద్యా సంస్థలు వాటి అనుబంధ కాలనీలు,వ్యాపార సముదాయాలు వేలాది అధునాతన భవనాలు మరియు ఇరవై వేల బలహీనవర్గాల గృహాల నిర్మాణంతో పాల్వంచ పట్టణం రాష్ట్రంలోనే ఒక అత్యున్నత పట్టణంగా అభివృద్ధి చెందినది.1987 వరకు మేజర్ గ్రామ పంచాయితీగా వున్న పాల్వంచను మున్సిపాలిటీగా మార్పు చేసిన సందర్భములో అప్పటి ఖమ్మం జిల్లా కలెక్టర్ గారు జిల్లా గజిట్ లో పాల్వంచ ఒకటే రెవిన్యూ గ్రామమని,సర్వే నెంబరు 1 నుండి 999 వరకు గల మొత్తం ప్రాంతం పాల్వంచ రెవిన్యూ గ్రామ పరిధిలో వున్నవని పేర్కొంటూ స్పష్టంగా పేర్కొనటం జరిగింది.

## గడచిన పది సంవత్సరాల్లో పాల్వంచలో తగ్గిన జనాభా

పాల్వంచ లో ఇప్పటి పరిస్థితి చూస్తే పట్టణం వేగంగా పతనం వైపు పయనిస్తోంది. పట్టణ జనాభా గడచిన పది సంవత్సరాలుగా తగ్గిపోతున్న సంగతి మనం గమనించాలి. పట్టణ అభివృద్ధి కుంటు పడుతున్నది. ఆర్థికంగా కూడా పాల్వంచ దిగజారిపోతున్నది. ఈ రోజున వున్న పరిస్థితి గమనిస్తే పాల్వంచలో భూముల కొనుగోలు, ఇళ్ళ నిర్మాణం చాలా తగ్గిపోయిన సంగతి గమనించాలి. వందల ఇళ్ళు నిర్మాణం కాబడి అమ్మకానికి నోచుకోని పరిస్థితిలో వున్నాయి. కనీసం అద్దెకు వచ్చే వాళ్ళు కూడా లేక వందల ఇళ్ళు ఖాళీగా వున్న పరిస్థితి పది సంవత్సరాల క్రితం లేదు.

## పాల్వంచ ఏజెన్సీ ప్రాంతమని షెడ్యూల్ ఏరియా భూ బదలాయింపులు

పాల్వంచ ఏజెన్సీ ప్రాంతమని షెడ్యూల్ ఏరియా భూ బదలాయింపు చట్టం 1/1970 పాల్వంచకు వర్తిస్తుందని కొందరు రెవిన్యూ అధికారులు ఆ చట్టాన్ని పాల్వంచలో అమలు చేయటం పాల్వంచ ప్రజలకు తెలుసు. ప్రత్యేకించి సర్వే నెంబర్లు...817, 999, 444 మరియు 727 లకు సంబంధించి ప్రభుత్వ, అసైన్ మెంట్ మరియు పట్టా భూములు కలసి వుండటం కూడా ఈ సమస్యకు కారణం. అనేకమంది ప్రజలు పాల్వంచకు సంబంధించి ఏర్పడ్డ ఈ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డ మాట వాస్తవం. భూముల అమ్మకాలు, కొనుగోళ్ళు, ఇళ్ళ నిర్మాణం, ల్యాండ్ కన్వర్షన్, ఎల్.ఆర్.ఎస్ ,పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వంటి అనేక అంశాలు ఈ ఏజెన్సీ సమస్యతో ముడిపడి పాల్వంచ ప్రజానీకాన్ని ఇబ్బందులపాలు చేసాయి.

అన్నింటికీ మించి పట్టణ అభివృద్ధికి ఉరిత్రాడు గా మారింది .పాల్వంచ ఏజెన్సీ ఏరియా అనే పేరుతో పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక ఎమ్మెల్యే పెత్తనం క్రింద అధికారుల పాలన పాల్వంచ పట్టణ ఈ అస్తవ్యస్త పరిస్థితికి కారణం.

## అధికారుల అవగాహనా రాహిత్యం పాల్వంచ పట్టణ ఉనికికే ప్రమాదకరం

పాల్వంచ పట్టణం అభివృద్ధి చెందుతున్న క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ అధికారుల స్వార్ధపూరిత, అవగాహనా రాహిత్యం కారణంగా పాల్వంచ పట్టణ ఉనికికే ప్రమాదకరంగా పరిణమించే కొన్ని ఘటనలు చోటుచేసుకున్నవి. రెవిన్యూ అధికారులు కొన్ని సర్వే నెంబర్లు ఏజెన్సీ అని, కొన్ని సర్వే నెంబర్లు నాన్ ఏజెన్సీ అని మౌకిక ఆదేశాలతో కొన్ని సందర్భాలలో భూ యాజమాన్య హక్కులు కల్పిస్తూ "నో అబ్జెక్షన్ సెర్టిఫికెట్స్ " ఇవ్వటం, పాల్వంచ రెవిన్యూ గ్రామానికి సంబంధించిన భూములకు ఎల్.టీ.ఆర్ నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేయటం, ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వటం, కొన్ని సందర్భాలలో ఏజెన్సీ ప్రాంతమని అవసరమైన ఎన్వోసి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) లు నిరాకరించటం, ల్యాండ్ కన్వర్షన్ నిరాకరించటం, రిజిష్ట్రేషన్లు చేయవద్దని రిజిష్ట్రేషన్ అధికారులను మౌకికంగా ఆదేశించటం, మున్సిపల్ ఎన్నికలు నిలిపివేయటం, మున్సిపల్ పరిధిలో ఎల్.ఆర్.యస్ నిరాకరించటం వంటి ఎన్నో చర్యల ద్వారా పాల్వంచ పట్టణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసినారు. ఇటువంటి చర్యల వలన పాల్వంచ పట్టణ ప్రజల నుండి రెవిన్యూ అధికారులు, ఎల్టీఆర్ కేసుల పేరుతో అనేకమంది పైరవీకారులు, బ్లాక్ మెయిలర్లు కోట్ల రూపాయలు దండుకున్నారు.

## పాల్వంచ పట్టణం ఏజెన్సీ ప్రాంతమా లేక నాన్ ఏజెన్సీ నా....?

పాల్వంచ పట్టణం ఏజెన్సీ ప్రాంతమా లేక నాన్ ఏజెన్సీ ప్రాంతమా అన్న విషయంలో అధికారులకు సరైన అవగాహన లేకపోవటం వల్ల కూడా ఈ రకమైన పరిస్థితికి దారితీస్తున్నది. స్వాతంత్రం వచ్చిన తర్వాత 1948 లో హైదరాబాద్ (జాగీర్ రద్దు ) చేయబడింది. రెగ్యులేషన్, 1358 ఫసలీ ప్రకారం తెలంగాణా ప్రాంతంలోని సంస్థానాలు, జాగీర్లు రద్దు అయినాయి. ఆ తరువాత 1950 వ సంవత్సరంలో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం పాల్వంచ తాలూకాలోని పాల్వంచ, అశ్వారావుపేట, దమ్మపేట, భూర్గంపాడు, నెల్లిపాక మరియు కుక్కునూరు గ్రామాలు మినహాయించి మిగిలిన గ్రామాలను ఏజెన్సీ ప్రాంతంగా నిర్ధారిస్తూ గేజిట్ నోటిఫికేషన్ ఇవ్వటం జరిగింది. ఆ నోటిఫికేషన్ లో గ్రామాల సహితంగా పేర్కొనడం జరిగింది. అట్టి గేజిట్ నోటిఫికేషన్ లో చివరిగా నోటిఫికేషను ప్రకటించిననాటికి ఉనికిలో వున్న వాటికే ఆ నోటిఫికేషన్ అమలు అవుతుందని చాలా స్పష్టంగా పేర్కొనటం జరిగింది. కాబట్టి రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం అప్పటికి పాల్వంచ రెవిన్యూ గ్రామం ఉనికిలో ఉన్న విషయం అర్ధమవుతుంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం అప్పటికి ఉనికిలో వున్న పాల్వంచ రెవిన్యూ గ్రామం నాన్ ఏజెన్సీ అని స్పష్టంగా తెలుస్తోంది.

## పాల్వంచ ను గిరిజనేతర ప్రాంతంగా గుర్తిస్తూ గ్రామపంచాయితి ఆ తరువాత మున్సిపాలిటీ ఎన్నికలు జరిగాయి

ప్రభుత్వం మరియు రెవిన్యూ డిపార్టుమెంట్ వారు పాల్వంచ రెవిన్యూ గ్రామంలో 1974 లో మరియు 1985 లో తెలుగు గ్రామీణ మాగాణి సమారాధన పేరుతో అనేకమంది పేద గిరిజనేతరులకు వ్యవసాయ భూములు కేటాయించి అసైన్ మెంట్ పట్టాలు ఇవ్వటం జరిగింది. అదే విధంగా గిరిజన, గిరిజనేతర పేద ప్రజలకు నివాస స్థలములు కేటాయించి పట్టాలు ఇవ్వటం జరిగింది. గత ఏడు దశాబ్ధాలుగా పాల్వంచలో అనేక వేల భూ బదలాయింపులు జరిగి రిజిష్ట్రేషన్లు జరిగాయి. పాల్వంచ ను గిరిజనేతర ప్రాంతంగా గుర్తిస్తూ గ్రామపంచాయితి ఆ తరువాత మున్సిపాలిటీ ఎన్నికలు జరిగాయి. అట్లాంటిది కొంతమంది అవగాహన లేని, అత్యుత్సాహం కలిగిన రెవిన్యూ అధికారులు తమకు తోచిన విధంగా వ్యవహరిస్తూ పాల్వంచ పట్టణం ఏజెన్సీ ప్రాంతమని ప్రచారంలోకి తేవటం జరిగింది. దానిపై పాల్వంచ పట్టణం లో గల భూములకు సంబంధించి ఎల్టియార్ కేసులు పెట్టగా గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ వారు రిట్ పిటిషన్ నెంబరు.5124/2006 నందు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ పాల్వంచ గ్రామం మొత్తం ఏజెన్సీ ప్రాంతం క్రిందకు రాదని, షెడ్యూలు ఏరియా భూ బదలాయింపు రెగ్యులేషన్,1959,ఆర్/డబ్ల్యు యాక్ట్ నెం.1 ఆఫ్ 1970, పాల్వంచకు వర్తించదని ఉత్తర్వులు జారీ చేసినది.

"రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం, ఏదైనా ప్రాంతం/ప్రాంతాన్ని షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించే అధికారం ఖచ్చితంగా భారత రాష్ట్రపతికి ఉంది. అటువంటి అధికారాన్ని వినియోగించుకుంటూ, భారత రాష్ట్రపతి షెడ్యూల్డ్ ప్రాంతాల (పార్ట్-బి, రాష్ట్రాలు) ఉత్తర్వును ప్రకటించారు. , 1950, మరియు అదే 07.12.1950 నాటి ఎస్.ఆర్ .%ూ%.1031 ద్వారా ప్రచురించబడింది హైదరాబాద్ (ప్రస్తుతం ఏ.పి యొక్క తెలంగాణ ప్రాంతం) వరంగల్ జిల్లాలోని పాల్వంచ తాలూకాలోని అన్ని గ్రామాలు (ప్రస్తుతం ఖమ్మం జిల్లా), పాల్వంచను మినహాయించి షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించబడ్డాయి కాబట్టి, ఖమ్మం జిల్లాలోని పాల్వంచ తాలూకాలోని పాల్వంచ గ్రామానికి ఎటువంటి దరఖాస్తు లేదు. (న్యాయమూర్తి వి.వి.ఎస్.రావు)"

## పాల్వంచ రెవిన్యూ గ్రామం.... ఏజెన్సీ కాదని తేల్చి చెప్పిన గౌరవ హైకోర్టు

పాల్వంచ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 1 నుండి 999 వరకు సంస్థాన్ భూములని, అది ఏజెన్సీ ఏరియా అని మరొక వివాదం. దానికి సంబంధించి పాల్వంచ ఏజెన్సీ ప్రాంతం అని కొంతమంది వుద్యోగస్తులు ఏజెన్సీ అలవెన్స్ కొరకు కోర్టుకు వెళ్ళగా హై కోర్టులో ప్రభుత్వం అట్టి దానిపై వివరణ ఇస్తూ ఒక మెమో నెంబరు.908-ఎ/78/ఎ3/92, తేది.02-05-1997 ద్వారా చాలా స్పష్టమైన వివరణ ఇచ్చింది. అందులో ప్రభుత్వం 07-02-1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల నాటికి పాల్వంచ సంస్థానం ఉనికిలో లేనందున పాల్వంచ రెవిన్యూ గ్రామం ఏజెన్సీ కాదని తేల్చి చెప్పింది. అంతే కాదు గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్ రిట్ పిటిషన్ నెంబర్ .7150/2004 కేసులో జాగీర్లు రద్దు అయిన తర్వాత ....సంస్థాన్ పాల్వంచ వునికిలో లేదు అని స్పష్టంగా పేర్కొంది. పాల్వంచ రెవిన్యూ గ్రామం మొత్తం నాన్ ఏజెన్సీ ఏరియా అని చెప్పింది.

"1959 నాటి ఎ.పి షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదిలీ రెగ్యులేషన్ %×% నిబంధనల ప్రకారం పూర్వపు పాల్వంచ లోని కొన్ని గ్రామాలు నోటిపై చేయబడినప్పటికీ, ప్రతివాదులు ఆధారం చేసుకున్న రాష్ట్రపతి నోటిఫికేషన్ ప్రకారం, కానీ, పాల్వంచ షెడ్యూల్డ్ ప్రాంతం నుండి మినహాయించబడింది. ఈ విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని, జాగీర్ల రద్దు దృష్ట్యా, సమస్థాన్ పాల్వంచ అని చెప్పలేము. నోటిఫైడ్ షెడ్యూల్డ్ ఏరియాల్లో కొనసాగుతుంది (జస్టిస్ ఆర్.సుభాష్ రెడ్డి)"

## ఏజెన్సీనా ప్రాంతమా కాదా అనేది రాష్ట్రపతి ఉత్తర్వులే ప్రామాణికం

ఒక ప్రాంతం ఏజెన్సీ ప్రాంతమా కాదా అన్నది నిర్ధారించటానికి గౌరవ రాష్ట్రపతి ఉత్తర్వులే ప్రామాణికం. ఒకవేళ అట్టి విషయమై ఏదైనా సంశయం ఏర్పడితే దానిని నివృత్తి చేసే అధికారం రాజ్యాంగ న్యాయస్థానాలైన గౌరవ హైకోర్ట్ మరియు సుప్రీంకోర్టులకు మాత్రమే వుంటుంది. గౌరవ హైకోర్ట్ అటువంటి సంశయాన్ని నివృత్తి చేసాక కూడా రెవిన్యూ అధికారులు తమ పరిధి దాటి పాల్వంచ గ్రామం ఏజెన్సీ ప్రాంతం అని నేటికీ చెప్పటం ద్వారా పాల్వంచ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇట్టి చర్యలు నిశ్చయముగా రాజ్యాంగ ఉల్లంఘన, రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన క్రిందికి వస్తుంది.

## మున్సిపాలిటీల చట్టం ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించదు

గౌరవ రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు పాల్వంచ రెవిన్యూ గ్రామం నాన్ ఏజెన్సీ అని నిర్ధారించుకున్న తర్వాతనే పాల్వంచ గ్రామాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చినారు. కానీ పాల్వంచ మున్సిపాలిటీకు కొంతకాలం ఎన్నికలు నిర్వహించిన తర్వాత ఎటువంటి కారణం లేకుండా హఠాత్తుగా ఎన్నికలు నిలిపివేసినారు. పాల్వంచ ఏజెన్సీ ప్రాంతమని అందువల్లనే ఎన్నికలు జరపటం లేదని తెలియజేయటం జరిగింది. వాస్తవంగా పాల్వంచ ఏజెన్సీ ప్రాంతం కాదని అనేక ప్రభుత్వ ఉత్తర్వులు, కోర్టు తీర్పులు వున్ననూ పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరుపకుండా, పాల్వంచ ప్రజల ప్రజాస్వామ్య హక్కును నిరాకరించటం జరుగుచున్నది. తద్వారా పాల్వంచ ప్రజలు అభివృద్ధి కి దూరం అవుతున్నారు.

## పాల్వంచలో మునిసిపల్ ఎన్నకలు జరగకపోవటానికి కారణం...?

పాల్వంచ మునిసిపల్ ఎన్నకలు జరగకపోవటానికి హైకోర్ట్ లో కేసులు వున్నవని, కోర్ట్ ఆర్డర్ వున్నదని కారణంగా చెబుతున్నారు. అనేక పత్రికలలో కూడా అవగాహన లేని వార్తలు వ్రాస్తున్నారు. నిజానికి పాల్వంచ మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి ఎటువంటి కేసు హైకోర్ట్ లో పెండింగ్ లో లేదు, అలాగే ఎలాంటి హైకోర్ట్ ఆర్డర్ కూడా లేదు. గతంలో మందమర్రిలో మునిసిపల్ ఎన్నికలను నిర్వహించకుండా హైకోర్ట్ లో కేసు వేసారు. ఆ కేసులో మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ వారు హైకోర్ట్ లో కౌంటర్ వేస్తూ అందులో మందమర్రి, పాల్వంచ మరియు మణుగూరు మునిసిపాలిటీలు ఏజెన్సీ ఏరియాలో వున్నాయని వ్రాసారు. 74 వ రాజ్యాంగ సవరణ షెడ్యూలు ఏరియాలకు వర్తింపజేయలేదు కాబట్టి ఆ మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించలేదని వ్రాసారు. అది తప్ప పాల్వంచ మునిసిపాలిటీకి సంబంధించి ఎటువంటి కేసు హైకోర్ట్ లో లేదు.

## అసలు కారణాలు తెలుసుకోలేను పరిస్థితిలో పాల్వంచ ప్రజలు...

మన పాల్వంచ పట్టణ ప్రజలు అసలు విషయమేంటో తెలుసుకోకుండా... అంతామన కర్మ అనుకుంటూ కూర్చుంటున్నారు ..తప్పితే అసలు కారణం తెలుసుకోవటం లేదు. ప్రతి ఎన్నికలకు ముందు వచ్చే వివిధ పార్టీల అభ్యర్ధులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం తప్పితే చేసిందేమీ లేకపోగా ,సమస్యను మరింత జటిలం చేస్తున్నారు. మన పాల్వంచ ప్రజల దరిద్రం ఏమిటంటే పాల్వంచ భూముల సమస్య పట్ల ఏ మాత్రం అవగాహన లేని వ్యక్తులు, మన శాసన సభ్యులు కావటం. ప్రస్తుత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు గతంలో కూడా ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పని చేసినా ఇప్పటికీ పాల్వంచ సమస్య మూలం ఏమిటో అర్ధం చేసుకోకుండా సర్వే నెంబర్లు 444, 727, 817 మరియు 999 లలో భూముల రిజిష్ట్రేషన్ల విషయంలో ఇబ్బంది వున్నట్లు దానికి పరిష్కారం చూపమని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని అభ్యర్ధించినట్లు పత్రికలలో చూసి ఆశ్చర్యం కలిగింది. అంతే కాకుండా పాల్వంచ మరియు కొత్తగూడెం రెండు పట్టణాలను కలిపి మునిసిపల్ కార్పోరేషన్ చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్ధించినట్లు ప్రభుత్వం కూడా పరిశీలిస్తామని తెలిపినట్లు చెప్పిన మాటలు మరింత గందరగోళం సృష్టిస్తున్నాయి. ఒక ప్రక్కన షెడ్యూలు ఏరియా కాని పాల్వంచ పట్టణాన్ని ఏజెన్సీ ప్రాంతం అనే పేరుతో మునిసిపల్ ఎన్నికలు జరుపకుండా సాగదీస్తుంటే దానిని పరిష్కరించకుండా మునిసిపల్ కార్పోరేషన్ చేస్తామనటం ఎలా సాధ్యమో ఆయనే చెప్పాలి.ఇంకో వైపు కొత్తగూడెం మునిసిపాలిటీలో షెడ్యూలు ప్రాంతమైన రామవరం ఏరియాని కలిపిన విషయంపై హైకోర్ట్ లో కేసు నడుస్తున్న సంగతి ఎమ్మెల్యే తెలుసో లేదో.

## మునిసిపల్ కార్పోరేషన్ కలపటం వల్ల పాల్వంచ సమస్య పరిష్కారం కాదు

మునిసిపల్ కార్పోరేషన్ చేయటం వలన పాల్వంచ సమస్య పరిష్కారం కాదు. పాల్వంచ సమస్య విలక్షణమైనది. భూముల సమస్య అయినా, మునిసిపల్ ఎన్నికలు అయినా పాల్వంచ రెవిన్యూ గ్రామం అంటే సర్వే నెంబర్ 1 నుండి 136 వరకు గల వాల్యూం-%×% మరియు సర్వే నెంబర్ 1 నుండి 999 వరకు గల వాల్యూం- %××% పహణీలలో చూపబడిన ప్రాంతం మొత్తం నాన్ ఏజెన్సీ ఏరియా అని ప్రభుత్వం నుండి స్పష్టమైన వుత్తర్వులు తేవాలని, ఆ రకమైన ప్రయత్నం చేయాలని, గత 25 సంవత్సరాలుగా వచ్చిన ప్రతి శాసన సభ్యులతో చెబుతూనే వున్నాను. వాళ్ళకి అందుకు అవసరమైన మెటీరియల్ ఇస్తూనే వున్నాను.కానీ సమస్య పట్ల అవగాహన కల్పించుకోకుండా తమకు తోచిన పరిష్కారం కోరుతూ పాల్వంచ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు.

## రాజకీయ పక్షాల నాయకులు సమస్య పట్ల సరైన అవగాహన పెంచుకోవాలి

పాల్వంచ ప్రజలకు వాస్తవ పరిస్థితి తెలియజేసి వారికి అవగాహన కలిగించాలని ఈ చిన్న ప్రయత్నం. పాల్వంచ పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాల నాయకులు సమస్య పట్ల సరైన అవగాహన పెంచుకుని తమ తమ పార్టీల జిల్లా రాష్ట్ర నాయకులు ,శాసన సభ్యులు మరియు మంత్రుల ద్వారా పాల్వంచ సమస్యను శాశ్వతంగా పరిష్కరించటంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

## పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి..

**మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ చేశారు.**



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం తల్లాడ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ తరపున నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులుబిజెపి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా,నిన్న రాజ్య సభలో.... అంబేద్కర్ అంబేద్కర్ అని పదే పదే ఆ పేరును ప్రస్థావిస్తున్నారు అని అంబేద్కర్ నీ అవమాణించిన బిజెపి వాళ్ళ గుణాన్ని బయట పెట్టుకున్నారు వారు మొదటి నుండి బాబా సాహెబ్ కీ రాజ్యాంగానికి వెతిరేకం అలాంటి ఆలోచనలు ఉంటేనే వస్తాయి ఆ మాటలు, కావున అమిత్ షా ని తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ తరపున బాబా సాహెబ్అంబేద్కర్ కీ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ చేశారు.

## తెలంగాణ ఒలంపిక్ సభ్యులు మహేందర్ కు ఘన సన్మానం



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 19, అక్షరం న్యూస్.

తెలంగాణ ఒలంపిక్ సంఘ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చిలువేరు మహేందర్ ను గురువారం సుల్తానాబాద్ లో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, కౌన్సిలర్లు ఎండి రఫీక్, పారుపల్లి గుణపతి, సీనియర్ క్రీడాకారులు బైరగొని రవీందర్ గౌడ్, గెల్లు మధుకర్, కుమార్ కిషోర్, అమ్మిరిశెట్టి తిరుపతి, జర్నలిస్టుల తో పాటు పలువురు ఘనంగా సన్మానించారు. మహేందర్ మరెన్నో పదవులు పొంది ఉన్నత స్థాయి కు చేరుకోవాలని ఆకాక్షించారు.

## అంబేద్కర్ ను అవమానించడం రాహుల్ గాంధీ పై భౌతిక దాడి చేయడం అత్యంత హేయమైన చర్య.

**అమిత్ షా బే షరతుగా క్షమాపణ చెప్పాలి...**

**బిజెపి ఎంపీలు ప్రజా ప్రతినిధులా? వీధి రౌడీలా? అని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ ప్రశ్న..**



ఖమ్మం/ వైరా డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ డిమాండ్ చేశారు.అంబేద్కర్ ని అవమానించిన తీరుపై పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శాంతియుత మార్గంలో నిరసన తెలిపిన క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంట్ భవనంలోకి రాహుల్ గాంధీ ని రానివ్వకుండా, భౌతిక దాడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం ముమ్మాటికి సహించని చర్యని, బిజెపి ఎంపీలు రౌడీలు మాదిరిగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఎన్ని అవమానాలు అయినా భరించడానికి రాహుల్ గాంధీ సిద్ధమని చెప్పడం కానీ సగటు అంబేద్కర్ వాదికి ధైర్యాన్నిచ్చే అంశమని. ఒంటెద్దు పోకడతో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, ఇది ముమ్మాటికి దేశ ప్రజలను అవమానించడమే అని అమిత్ షా నిరంకుశతత్వాని వీడి హుందాతనంగా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దేశ ప్రజలందరూ పురవీధుల్లో బహిరంగ నిరసనకు తెలియజేస్తామని హెచ్చరించారు.

## హొంమంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలి...

రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు...
జాంబవ వారసులం




ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 19( అక్షరంన్యూస్)

పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని జాంబవవారసులం సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

"జాంబవవారసులం" సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన చట్టం, హక్కుల ద్వారా రాజకీయాల్లోకి ఆపై అధికారంలోకి వచ్చి మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ నే చులకన చేసి మాట్లాడుతూ... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దుతున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలతో మోడీ దళితుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని కపట నాటకాలు ఆడుతూనే తన సహచర మంత్రులతో మనువాద వ్యక్తులతో విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పట్ల, దళితుల పట్ల బీజేపీ పార్టీకి, ఆ పార్టీ నేతలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని విమర్శించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషన పట్టి భారత రాజ్యాంగాన్ని రచించి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ కారకుడయ్యాడని కొనియాడారు. ప్రపంచ దేశాలు విశ్వజ్ఞానిగా అంబేద్కర్ ను కొనియాడుతున్నారని తెలిపారు. అటువంటి అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెూం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని అన్నారు. లేనియెడల దశలవారిగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మరికంటి కన్నారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్రా ఉపేంద్ర సాహు, దళిత బహుజన నాయకుడు జక్కుల రాజేష్, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపల అంబెద్కర్, కేదాస్ కృష్ణ, నెమలి కిషోర్, మాతంగి అనిల్, వూటుకూరి నాగేశ్వరరావు, వరకాల నాగరాజు, తోళ్ల శ్రీను, కంభంపాటి రాజారత్నం, మహిళా సంఘం నాయకురాలు మామిడాల ఝాన్సీ, కాంపాటి ప్రభుదాస్, పల్లెపొంగు విజయ్, పరిమల రాము, మట్టే నగేష్, నేలమర్రి రామారావు, తప్పెట్ల భాస్కర్, కోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాఘవులు కి ఘన నివాళి..

**అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులుఇటీవల మృతి చెందారు. గ్రామంలోఆయన దశదినకర్మ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, యల్లంకి వెంకటేశ్వరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో గ్రామస్తులు గుమ్మా వలరాజు, బొంతు వేణు, అలవాల దావీదు, తాళ్ల ఆగస్టీన్ తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ కి స్టేట్ కుఎంపికైన... గిరిజన ఆణిముత్యాలు..




ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామానికి చెందిన సింధు ప్రియా, రామ్ చరణ్ నాయక్ అనిల్ కుమార్ నాయక్ లు. సీఎం కప్ కి స్టేట్ కు గిరిజన ఆణిముత్యాలు ఎంపికయ్యారు...నేడు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో జరిగిన సీఎం కప్పు పోటీలో 1) ఉమెన్స్ కాలేజీ ఖమ్మం డిగ్రీ సెకండ్ ఇయర్ ధర్మసోత్ సింధు ప్రియా అట్లాటిక్స్ లో. 400 మీటర్ ద్వితీయ స్థాయిలో మరియు లాంగ్ జంప్ లో ద్వితీయ స్థాయిలో మెడల్..

2) ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ జూడో 10వ తరగతి ధర్మసోత్ అనిల్ కుమార్ నాయక్. అట్లాటిక్స్ లో ట్రై అక్ లాన్.సి లో ద్వితీయ స్థాయిలో మెడల్ ను సాధించారు.

3) హకీంపేట స్పోర్ట్స్ స్కూల్

8వ తరగతి ధర్మసోత్ రామ్ చరణ్ నాయక్. జూడో గేమ్ లో ప్రథమ స్థానాన్ని కైలాసం చేసుకోవడం జరిగింది. 27.12.24.నా హనుమకొండలో జరగబోయే. సీఎం కప్పుకు తల్లాడ మండలం. రంగం బంజర్. గ్రామం నుండి ఈ ముగ్గురు అన్నదమ్ములు. స్టేట్ కు వెళ్లనున్నారు అని వారు తెలిపారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తితో విజయం కోసం దీక్షతో కృషి చేశారన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని ఇస్తాయన్నారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా అత్యంత అవసరమైనవిగా భావించాలని తెలిపారు. ముగ్గురు అన్నదమ్ములకు అభినందనలు తెలియజేశారు. ఆ ప్రజలు క్రీడలకు ఎంపికైన ముగ్గురిని అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు భీమదేవరపల్లి క్రీడాకారులు



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 19(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా కేంద్రంలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 17 నుంచి 19 వరకు జరిగిన సీఎం కప్ పోటీల్లో భీమదేవరపల్లి మండల క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కబడ్డీ, ఖో ఖో, కరాటే, యోగ, లాంగ్ జంప్, రన్నింగ్ క్రీడా అంశాలలో పథకాలు సాధించారు. బాలురు, బాలికల కబడ్డీలో 7 గురు, బాలికల ఖో ఖో పోటీల్లో 4 గురు, యోగ, కరాటే లో ఒక్కొక్కరు, అథ్లెటిక్స్ లో ఒకరు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 31 నుంచి జనవరి 2 వరకు జరిగే సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం అభినందించారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత...



ఖమ్మం/ వైరా డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

నేడు 132%ఖఎ జుꢀ% సబ్ స్టేషన్ /అన్నారుగూడెం

లో మరమ్మతుల కారణంగా వైరా మండలం లో ఉదయం 10:00నుండి మధ్యాహం 2:00 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. సుందర్ కుమార్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

## మర్యాదపూర్వకంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసిన డిప్యూటీ సిఇఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నాగపద్మజ,



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ డిప్యూటీ సిఇఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నాగపద్మజ, గురువారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## కూసుమంచి లో ధ్యానోత్సవ విజయాన్ని కాంక్షిస్తూ ర్యాలీ ...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

మొదటి ప్రపంచధ్యాన దినోత్సవం %ణవష%-21 పురస్కరించుకొని శ్రీరామచంద్ర మిషన్, హార్ట్ ఫుల్ నేస సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా 3రోజులు పాట యోగా, ధ్యానం శిక్షణా తరగతుల స్థానిక మెయిన్ రోడ్డు లోని ఎస్ ఆర్ బ్రదర్ ఫంక్షన్ హాల్ నందు ఈనెల డిసెంబర్ 20,21,22 శుక్ర,శని, ఆదివారలలో సాయంత్రం 5:30 నుంచి 7:00గం"ల వరకు నిర్వహిస్తున్నారు. దీనికి 15 స"%×%రాలు దాటిన వారందరు ఆహ్వానితులె.అన్ని సమస్యలకు సమగ్ర ఆరోగ్యానికి పరిష్కారమైన ధ్యానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని నిర్వహక్కులు తెలియచేసారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ల కు సంప్రదించండి. . 8096689839,9581515156 ఈ ర్యాలీ కార్యక్రమంలో హార్ట్ ఫుల్




నేస్ సంస్థ ప్రతినిధులు టి.నరసింహచారి, ఏ.నరేందర్, ఎన్క.రుణాకర్, కె.అనురాధ, ఎం.కవిత, పి.అరుణ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందజేసిన స్పోర్ట్స్ ఆఫీసర్




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ : సీఎం కప్ 20 24 లో భాగంగా 16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ సెంటర్లోనిర్వహించిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన భద్రాద్రి జిల్లా క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామిరెడ్డి ఈరోజు రామచంద్ర డిగ్రీ కళాశాలలోని మైదానంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు ఇవ్వడం జరిగింది. ఈ గెలుపొందిన క్రీడాకారులను స్పోర్ట్స్ ఆఫీసర్ పరావంద రామిరెడ్డి అభినందించడం జరిగింది. ఈ జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ 20 24 లో స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో ఆడటానికి ఎంపిక అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధరామిరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు మరియు క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నఉన్నతాధికారులు నిర్ణయాలు..

**రద్దు చేసిన బస్సులను కొనసాగించాలి.**

**కార్మికులపై ఆర్.టీ.సి డి.యం వేధింపులు ఆపాలి..**

**ఉన్నతాధికారుల మొండి వైఖరికి నిరసనగా ఆర్టీసీ డిపో ముందు సిపిఎం ధర్నా..**

**డిసెంబర్ నెలాఖరుకు బస్సులు పునరుద్ధరిస్తాం... డిపో మేనేజర్ హామీ..**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ : భద్రాచలం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతుందని ఇటువంటి నిర్ణయాలు ఆర్టీసీ ఆర్.ఎం మరియు భద్రాచలం డిఎం లు తీసుకోవడం సరైనది కాదని, రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని, భద్రాచలం డిపోలో కార్మికులపై ఆర్టీసీ డిఎం వేధింపులు ఆపాలని, సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా వద్దకు ఆర్టీసీ డి.ఎం తిరుపతిరావు వచ్చి డిసెంబర్ నెల చివరినాటికి రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తామని, కార్మికుల సమస్యలపై జేఏసీ నాయకులతో చర్చిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనేక రాష్ట్రాల నుంచి భద్రాచలం వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రయాణం దూరం అవుతున్న పరిస్థితి ఏర్పడుతుందని, భద్రాచలం నుండి బి హెచ్ సి ఎల్, కెపిహెచ్బి, చెన్నై, శ్రీశైలం తదితర బస్సులు రద్దు చేయడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు ట్రావెల్స్ వైపు వెళ్లి అధిక భారాన్ని మోయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు.

మణుగూరు, కొత్తగూడెం, సత్తుపల్లి తదితర డిపోల నుండి మియాపూర్ వరకు మూడు మస్టర్లతో బస్సులు నడుపుతున్నప్పుడు భద్రాచలం నుంచి నడపడానికి వస్తున్న ఇబ్బంది ఏమిటి అని వారు ప్రశ్నించారు. గత నెల రోజుల క్రితమే సిపిఎం పట్టణ కమిటీ ఆర్టీసీ భద్రాచలం డిఎంకు వినతిపత్రం సమర్పించినా స్పందించకపోవడం దారుణమని అన్నారు. కూనవరం విఆర్ పురం సర్వీసులను కూడా తగ్గించడం సరైనది కాదని తక్షణమే ఆ ప్రాంతం వైపు సర్వీసులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నడపాలి తప్ప కేవలం లాభాలు మాత్రమే చూడకూడదు అని అన్నారు. ముఖ్యమైన ప్రాంతాలకు బస్సులు రద్దు చేయడం వల్ల ప్రైవేటు ట్రావెల్స్ పెరిగాయని ఇది పరోక్షంగా ప్రైవేటు ట్రావెల్స్ కి గులాంగిరి చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఆర్టీసీ బస్టాండ్ ముందు నిలుపుదల చేసి ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతుంటే చూస్తూ ఎలా ఊకుంటారని ప్రశ్నించారు. కార్మికులకు పని భారం పెంచుతూ కార్మికుల శారీరకంగా మానసికంగా ఒత్తిడికు గురయ్యే పద్ధతుల్లో వ్యవహరించడం సరైనది కాదని, కార్మికులకు అనారోగ్యం సందర్భంలో హాస్పటల్ కు స్వయంగా డిపో మేనేజరు లెటర్ ఇచ్చి పంపవలసిన బాధ్యత ఉందని అది కూడా ఇక్కడ జరగడం లేదని అన్నారు. కార్మికుల హక్కులు కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల చట్టాలు అమలు చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉన్నతాధికారులు కలిసి పనిచేస్తేనే ఆర్టీసీ పురోగతి సాధ్యమవుతుందని, గతంలో భద్రాచలం ఆర్టీసీ డిపోకు అనేక అవార్డులు, రివార్డులు పొందిన చరిత్ర ఉన్నదని పేర్కొన్నారు.ఇచ్చిన హామీ అమలు చేయకుంటే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమంనిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు యుస్తెల జ్యోతి, ఎన్ నాగరాజు, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, ఎస్ .డి.ఫిరోజ్, ఏ రత్నం, ఏ జేగౌతమి, వై. పూర్ణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ లను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను తొలగించాలని ఐటిడిఎం ప్రాజెక్టు అధికారి మరియు స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ కి ఫిర్యాదు...




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ : ఆదివాసి సమితి( ఏ ఎస్ )కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని గిరిజన బాలికల డిగ్రీ హాస్టల్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా అక్రమంగా ఫుట్ పాత్ లను ఆక్రమించి బడ్డీ కొట్లు ఏర్పాట్లు చేసుకోవడం వలన సాయంత్రం సమయంలో కొంతమంది ఆకతాయిలు అక్కడికి చేరుకొని మద్యం సేవించి సిగరెట్లు కాలుస్తూ గిరిజన బాలికలను, విద్యార్థినులను ఈవిటీజింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నందున బడ్డీ కోట్లను తొలగించమని ప్రాజెక్ట్ అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగినది. అదేవిధంగా పాత మార్కెట్ ప్రాంతంలో ఫుట్ పాత్ లను ఆక్రమించి కట్టిన వాటిని కూడా తొలగించాలని ఫిర్యాదు చేయడం జరిగినది, స్పందించిన ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి గారు వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినారు.

## గిరిజనులను మర్యాదపూర్వకంగా పలకరించి వారికి కావలసిన పనులు సకాలంలో చేసి పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ : మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలను ండి గిరిజనులు వస్తూ ఉంటారని వారి పట్ల మర్యాదపూర్వకంగా పలకరించి వారికి కావలసిన పనులు సకాలంలో చేసి పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.గురువారం నాడు తన చాంబర్లో గ్రూప్ ఫోర్ ద్వారా జూనియర్ అసిస్టెంట్ గా నియమితులైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీడిఏ కార్యాలయానికి కార్యాలయం పనులు వ్యక్తిగత పనులపై గిరిజనులు వస్తూ ఉంటారని వారికి కావలసిన పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కొత్తగా నియమితులైన అభ్యర్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, పరిపాలన అధికారి సున్నం రాంబాబు, జూనియర్ అసిస్టెంట్లు బండారు సాయిచంద్, ధారావత్ పవన్ కళ్యాణ్, శీలం భావన, టి. సూపర్ సజీవన్, అనిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను అరెస్టు చేసి బర్తరఫ్ చేయాలి...లేదంటే ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదు



టీపీసీసీ మీడియా మరియు కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 19/ అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అమిత్ షా కేంద్ర హెూం మంత్రి పదవిని అనుభవిస్తున్నారు.అంబేద్కర్ భారత రాజ్యగం ద్వారా పెట్టిన భిక్షతోనే.. మంత్రి పదవులు అనుభవిస్తూ...అంబేద్కర్ ని అవమానించడం ఆయన ఆత్మ సాక్షిగా చేసిన ద్రోహమే..సాక్షాత్తు రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడం రాజ్యాంగ విరుద్ధమే..నిరీక్షణ నిరక్షరాశులకు కూడా అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగ నిర్మాత అని సుపరిచితమే.. కానీ కేంద్ర హెూం మంత్రి స్థాయిలో ఉండి అంబేద్కర్ని అనాలోచితంగా.. అర్థరహిత వ్యాఖ్యలు చేసిన హెూంమంత్రి అమిత్ షా పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి.అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి.దళితుల ఐకాన్ అంబేద్కర్ పై ప్రధాని నరేంద్రమోడీకి విశ్వాసం ఉంటే అమిత్ షాని మంత్రి వర్గం నుంచి తొలగించాలి.అమిత్ షా.. వెంటనే భారత దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి..ప్రధాని మోడి... అమిత్ షాని మంత్రి పదవి నుంచి తొలగించ పోతే భారత దేశ ప్రజలు వీధుల్లోకి వచ్చి.. మీ సీట్లు చి%శీ%పండం ఖాయం.అమిత్ షాకు కేబినెట్లో కొనసాగే హక్కు లేదు.. ఆయన్ను బర్తరఫ్ చేయాలి, అలా అయితేనే ప్రజలు శాంతియుతంగా ఉంటారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోసం ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉంటారు..

## బైండ్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



కొడకండ్ల,డిసెంబర్19(అక్షరం న్యూస్):రిటైర్డ్ హైకోర్టు జస్టిస్, ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీం అక్తర్ సాహెబ్ ను గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా బైండ్ల సంఘం నాయకులు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు.అనంతరం రాష్ట్ర గౌరవ సలహాదారులు జిలకర కృష్ణకర్ మాట్లాడుతూ బైండ్ల కులం అత్యంత సామాజిక అసమానతల కు గురవుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి రిజర్వేషన్ ఫలాలు పొందని కులంగా గుర్తించాలని, ప్రభుత్వ పథకాలు విద్య, ఉద్యోగ, ఉపాధి,రాజకీయ రంగాలలో ఎలాంటి లబ్ధి పొందని కులంగా గుర్తించాలని,షెడ్యూల్డ్ కులాలోని 59 కులాలలో ఆర్థిక సామాజిక వెనకబడిన కులంగా బైండ్ల కులాన్ని గుర్తించాలని,ఎస్సీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాటాను 18 శాతానికి పెంచుతూ బైండ్ల కులాన్ని ఎస్సీ - ఏ జాబితాలో చేర్చి ఎస్సీ - ఏ జాబితాకు కనీసం 7 శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని,షెడ్యూల్ కుల వర్గీకరణలో క్రిమిలేయర్ విధానాన్ని వర్తింప చేయకూడదని కోరుతూ వినతి పత్రాన్ని అందించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిలకర యాలాద్రి,వనం ఏకాంతం ఏకాంతం,జిల్లా నాయకులు జిలకర రంజిత్, జిలకర కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పరిహార అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పరిహార అటవీ పెంపకంపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

పరిహార అటవీ పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో పరిహార అటవీ పెంపకం, అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 1500 హెక్టార్ల అటవీ భూమి డైవర్షన్ కు గురయ్యిందని ఆయన తెలిపారు. అటవీ భూమిని అసైన్డ్ పట్టాల పంపిణీ చేసిన వివరాలు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సరిచూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు అటవీ భూములు పోనూ, గుట్టలుగా అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

అడవుల సంరక్షణ కు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూములలో పంట కోతల తర్వాత వరి కొయ్యలు, పంట అవశేషాలు తగులబెట్టడం వల్ల అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో ఎంపిడివో, తహసీల్దార్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు, అటవీ అధికారులు సమావేశమై పంట కోతల తర్వాత తగులబెట్టకుండా వుండేలా పోడు రైతులకు అవగాహన కల్పించే కార్యాచరణ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో క్షేత్ర సందర్శన చేసి, పోడు రైతులకు పంట అవశేషాలు, వరి కొయ్యలు తగులబెట్టడం తో నష్టాలపై చైతన్య పరచి, అలా చేస్తే చట్ట ప్రకారం తీసుకొనే చర్యలపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో లు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ స్టోన్ క్రషర్ సమీపంలో ఉరేసుకొని టిప్పర్ డ్రైవర్ ఆత్మహత్య.. .

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)



తల్లాడ: ఉరేసుకొని టిప్పర్ డ్రైవర్ మృతి చెందిన ఘటన గురువారం తల్లాడ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం నరసరావుపేట సమీపంలోని ఎమ్మెస్సార్ స్టోన్ క్రషర్ లో చతిస్గడ్, రాయపూర్ జిల్లా, మజ్దూర్ నగర్ కు చెందిన బలేంధర్ విశ్వకర్మ (28) టిప్పర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు భార్య భర్తల మధ్య గొడవలతో భార్య తన వద్ద నుండి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన బలేందర్ విశ్వకర్మ గురువారం స్టోన్ క్రషర్ సమీపంలోని గుట్టల్లోకి బహిర్భూమికి వెళ్లి తలపాకతో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. అనుమానం వచ్చిన సూపర్వైజర్ పరిశీలించగా చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. దీంతో తల్లాడ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై కొండలరావు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కి ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చురుగ్గా సాగుతున్న వీరన్న గుట్ట పైకి మెట్ల మార్గం పనులు

**పనులను పరిశీలించిన ఎంపీడీవో వీరేశం**



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 19(అక్షరం న్యూస్):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం పక్కనే ఉన్న పురాతన గుట్టపైకి వెళ్లేందుకు జరుగుతున్న మెట్ల మార్గం పనులు చురుగ్గా సాగుతున్నాయి. గురువారం మెట్ల మార్గం పనులను ఎంపీడీవో వీరేశం పరిశీలించారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో పనులు మొదలయ్యాయి. జెసిబి తో కొండపైకి దారి కోసం చెట్లు, బండలు తొలగిస్తున్నారు. కొండమీద పురాతన ఆలయం, 7 కోనేరులు ఉన్నాయి. గుట్టపై కొలువుదీరిన వీరభద్ర స్వామి క్రీ. శ 1600 సంవత్సరంలో కొంతమంది కుమారులు కొండపైకి వంట చెరుకు కోసం ఎడ్లబండ్లతో వెళ్లారు. వంట చెరకు సమకూర్చుకొని సేదతీరిన పిదప ఎడ్లు కనపడకుండా పోవడంతో, రాత్రి అక్కడే నిద్రకు ఉపక్రమించారు. వారికి వీరభద్ర స్వామి కలలో కనిపించి గుట్టపై నుంచి కిందికి దించి ఆలయంలో ప్రతిష్టిస్తే మీ ఎడ్లు లభిస్తాయని చెప్పి అదృశ్యమైనట్లు ప్రతితీ. స్వామివారి ఆజ్ఞతో గుట్ట కింద వీరభద్ర స్వామిని ప్రతిష్టించినట్లు, ఈ క్రమంలో స్వామివారి కాలు విరిగినట్లు స్థానికులు చెబుతుంటారు. ఆలయం క్రీ. శ 1410 లో శ్రీ మల్లికార్జున పండితుని మనవడు కేదారి పండితుడు ప్రతిష్టిస్తున్నట్లు చరిత్ర ఆధారంగా తెలుస్తుంది.

# భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు డిపిఆర్ తయారు చేయాలి...జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సౌండ్, లైటింగ్, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ..**

**ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లకు ధీటుగా భక్త రామదాసు కళా క్షేత్రాన్ని తీర్చిదిద్దాలి..**

**భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరణ చేసేందుకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళా క్షేత్రంలో చేపట్టిన ప్రూఫ్ లీకేజీ, మరమ్మత్తు పనులు, ఎంట్రీ కలర్ వాష్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి కళలకు,కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కు ధీటుగా తయారు చేయాలన్నారు.

భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగుపర్చడం, దయాస్ ఏర్పాటు, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు వంటి వివిధ అంశాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి ఆర్కిటెక్చర్ ను పిలిపించి డిజైన్ మోడల్ రూపొందించి డిపిఆర్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, డిప్యూటీ ఇంజనీర్ మహేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపులో భాగమే కేటీఆర్ పై అక్రమ కేసు...



కేటీఆర్ పై అక్రమ కేసును బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగానే ఎదుర్కొంటుంది..

ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

ఫార్ములా %-% ఈ కార్ రేసింగ్ లో అవకతవకలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కుట్ర కేసును తీవ్రంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఖండించారు.

కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష లో భాగమేనని ఆయన విమర్శించారు. ఇలాంటి కుట్ర కేసుల వల్ల బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఆయన పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ఫార్ములా %-% ఈ కార్ రేసింగ్పై అసెంబ్లీలో చర్చకు సవాలు విసిరిన కేటీఆర్ కు సమాధానం చెప్పలేక పలాయనం చిత్తగించిన కాంగ్రెస్ ప్రభుత్వం.

ఓటుకు నోటు కేసులో జైలు జీవితం గడిపిన రేవంత్ రెడ్డి దానికి ప్రతీకారంగానే కేటీఆర్ పై అక్రమ కేసు తెరలేపినాడు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ నియంత విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించి ఆయన పాలనకు చరమగీతం పాడుతామని ఆయన హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన అక్రమ కుట్ర కేసును తెలంగాణ ప్రజలు, ప్రజా స్వామ్య వాదులంతా ఖండించాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.

# నేడు విద్యుత్ కు అంతరాయం..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

నేడు అన్నారుగూడెం 132 కేవీ సబ్ష్టేషన్ నందు మరమ్మతులు నిమిత్తం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 వరకు తల్లాడ , ఏన్కూరు, కల్లూరు మండల వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం కలుగుతుందని తల్లాడ విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ తెలిపారు.కావున వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని ఏఈ ప్రసాద్ కోరారు.

# మండల పాలనపై తహసిల్దార్ లు పట్టు సాధించాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- **మండల పాలనపై తహసిల్దార్ లు పట్టు సాధించాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **మండలంలోని పి.హెచ్.సి, గురుకులాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేయాలి..**
- **ప్రభుత్వ భూములలో ప్రైమ్ ల్యాండ్స్ కు వెంటనే ఫెన్సింగ్ వేయాలి..**
- **సంక్రాంతి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి..**
- **రెవెన్యూ శాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 19 (అక్షరంన్యూస్)

మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవా దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఓటర్ల జాబితా తయారీ, తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి లోపల ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో 4,400 ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంటే వీటిలో దాదాపు 2400 దరఖాస్తులు ఫిజికల్ ఫైల్ అందని కారణంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని పూర్తి చేసేందుకు సంబంధిత ఫైల్స్ వెంటనే రెవిన్యూ డివిజన్ అధికారి,అదనపు కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు.

మండలాల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు ఎటువంటి వ్యూహం పాటించాలో ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి తహసిల్దార్ తన దగ్గర ఉన్న పెండింగ్ దరఖాస్తులు ఎలా పరిష్కరించాలో ప్రణాళికను రెవెన్యూ డివిజన్ అధికారికి సమర్పించాలని, సంక్రాంతి వరకు ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పరిష్కారం అవ్వాలని అన్నారు.

5 ఎకరాల కంటే తక్కువ ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులను డిసెంబర్ నెలలో, 10ఎకరాల వరకు ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులు సంక్రాంతి వరకు పరిష్కరించాలని, 10 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న దరఖాస్తులను సంక్రాంతి తర్వాత ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పరిష్కరిద్దామని కలెక్టర్ తెలిపారు.

మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి స్పందన రావడం లేదని, మండల స్థాయి సమస్యలకు జిల్లా వరకు దరఖాస్తుదారులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ లపై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రజావాణికి వచ్చే దరఖాస్తుల డిస్పోజల్ లో క్వాలిటీ పెంచాలని, మండల ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం పెంచాలని అన్నారు.

మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని అన్నారు. మండల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ తనిఖీ చేస్తూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేయాలని అన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శనలో బియ్యం నాణ్యత, ఆహార సామాగ్రి భద్ర పరిచే స్టోర్ రూమ్ ను తప్పనిసరిగా పరిశీలించాలని, దుప్పట్లు ఉన్నాయా, దోమల నుంచి రక్షణకు తీసుకుంటున్న చర్యలు చేపట్టాలని, చిన్న, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అన్నారు.స్లాట్ బుకింగ్ సమయంలో రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలను అనవసరంగా అధిక సమయం వేచి ఉండేలా చూడవద్దని,ఏదైనా రిజిస్ట్రేషన్ ఆపాల్సి వస్తే రాత పూర్వకంగా కారణాలను తెలియజేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకునే వారి ఐడెంటిటీ గుర్తించిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రైమ్ ల్యాండ్స్ ను ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా వెంటనే ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవాలని అన్నారు. మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు, ఎంత భూమి ఆక్రమణకు గురైంది, ఎవరు ఆక్రమించారు, దానికి గల కారణాలు, ప్రస్తుత స్థితిగతులు మొదలగు అంశాలపై నివేదిక అందించాలని అన్నారు.

ప్రభుత్వం ఎంత భూమి పంపిణీ చేసింది, సంబంధిత లబ్దిదారుల దగ్గర ఇప్పుడు ఎంత ఉంది వంటి వివరాలను సేకరించాలని అన్నారు. ప్రభుత్వ భూ ఆక్రమణదారులలో తక్కువ భూమి ఆక్రమించిన పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరైనా ఉంటే వారి ఆర్థిక స్థితిగతులను నివేదికలో పొందుపర్చాలని అన్నారు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ప్రైమ్ ల్యాండ్స్ కు వెంటనే ఫెన్సింగ్ వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి ప్రధాన కార్యాలయం నుండి మనకు వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలు గురించి వివరాలను తెలియ జేయాలని, తీసుకున్న చర్యలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకే రకమైన దరఖాస్తుతో ప్రజలు పలు మార్లు కార్యాలయానికి వచ్చే అవకాశం ఉండవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని చిదిమేసిన పాల వ్యాన్





కరీంనగర్/ చిగురుమామిడి/ డిసెంబర్ 19(అక్షరం న్యూస్)

అప్పటి దాకా తన మిత్రురలతో సంతోషంగా, అడి, పాడి, తన గురువులు చెప్పిన పాఠాలు చదువు కొని, సాయంత్రం ప్రభుత్వ పాఠశాల నుండి ఇంటికి వెళుతూ. ఇంతలోనే పాల వ్యాను రూపంలోయమపాశమై ఆ చిన్నారిని కబళించింది.. పూర్తి వివరాల్లోకి వెళితే చిగురు మామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఓ చిన్నారి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. గురువారం సాయంత్రం, పాఠశాల ముగిసిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్తున్న బొల్లి మహి (7) అనే రెండవ తరగతి విద్యార్థిని, వెనుక నుంచి వేగంగా వచ్చిన మిల్క్ వ్యాన్ టిఎస్ 23%ు% 6285 ఢీకొట్టింది. తీవ్ర రక్తస్రావంతో బాలికను 108 ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆమె మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ రాకేష్పై చిన్నారి తండ్రి బొల్లి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బండి రాజేష్ వెల్లడించారు. ఇదే పాఠశాల సమీపంలో మరో వ్యక్తి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం, తాజాగా ఈ ఘటన జరగడంతో గ్రామంలో విషాదం నెలకొంది. చిన్నారి మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్తులను కలిచివేశాయి.

# అంబేద్కర్ దేవుడి కంటే తక్కువేం కాదు..!

**కేంద్రమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి**

**ముల్కనూరులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో**

**అమిత్ షా దిష్టిబొమ్మ దహనం**

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 19(అక్షరం న్యూస్):

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నా, రాస్తారోకో నిర్వహించి, అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా పదవిని పొంది, ఆయనపై అవహేళనంగా మాట్లాడిన అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ దేశ ప్రజలకు దేవుడి కంటే తక్కువేం కాదని, ఆయన దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల దూతగా ఎప్పటికీ నిలుస్తారన్నారు. అంబేద్కర్ ను అవమానించినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల స్వామి, భీమదేవరపల్లి అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, చిదురాల స్వరూప, మాడుగుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609